


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 222 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 18 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :222 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 18 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## అమరావతికి వస్తున్న మోదీ... ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలి




- అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనన్న షర్మిల
- ఇప్పుడు మళ్లీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శ
- హామీలన్నీ బుట్ట దాఖలు చేసి ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్: ప్రధాని మోదీ మే 2న అమరావతి లో పర్యటించనున్న సంగతి తెలిసిందే. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యం లో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతికి మోదీ చేసిన సాయం చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమేనని ఆమె అన్నారు. ఆనాడు గాలి మోటార్లో తిరిగి ఆంధ్రుల నెత్తి మీద మట్టి కొట్టారని... ఇప్పుడు మళ్ళీ సున్నం కొట్టడానికి వస్తున్నారని విమర్శించారు. చివరకు ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అమరావతిని 'మోదీ శంకుస్థాపనల ప్రాజెక్ట్' కింద మార్చేశారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. లరాజధాని నిర్మాణంపై

వివరాలు 2లో..

## నీకు, నీ అన్నకు పదవులు ఇస్తే చాలా...

# ఇక మాట్లాడరా?

- తిరుమలలో జరుగుతున్న అపచారాలపై పవన్ మాట్లాడటం లేదన్న రోజా
- గోవుల మరణాలను బయటపెట్టిన భూమనపై కేసులు పెట్టాలనడం సరికాదని వ్యాఖ్య
- గోవులు చనిపోతుంటే పవన్ స్పందించడం లేదని మండిపాటు
- ప్రభుత్వ తప్పుల్లో పవన్ భాగస్వామ్యం ఉందన్న రోజా గోశాల పరిస్థితి ప్రజలందరికీ తెలియాలని వ్యాఖ్య




పెన్ పవర్ డెస్క్:మీకు, మీ అన్నకు పదవులు, ప్యాకేజీలు ఇస్తే చాలా? మీ నోరు పెగలదా? అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మండిపడ్డారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే మీరు... ఈరోజు తిరుమలలో ఎన్నో అపరాచాలు, ఘోరాలు జరుగుతున్నా ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సనాతన ధర్మంలో గోమాతలను పూజిస్తారని... ఈరోజు గోశాలలో గోవులు చనిపోతుంటే ఎందుకు స్పందించడం లేదని రోజా అన్నారు. దేవుడితో ఎవరూ పెట్టుకోవద్దని చెప్పారు. తిరుమల విషయంలో ఎవరు తప్పులు చేసినా ఎంత పెద్దవారైనా కేసులు పెట్టాలని... కానీ, గోశాలలో జరిగిన విషయాన్ని బయటపెట్టిన భూమన కరుణాకర్ రెడ్డిపై కేసులు పెట్టాలని అనడం సరికాదని అన్నారు. గోశాల పరిస్థితికి కారణమైన వారిపై కేసులు పెట్టి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుల్లో పవన్ కల్యాణ్ కు కూడా భాగస్వామ్యం ఉందని రోజా అన్నారు. పవన్ ఏడు కొండల మెట్లను కడగాలని చెప్పారు. టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు మరణించాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గోశాల వద్దకు రావాలంటూ కూటమి నేతలు సవాల్ విసిరారు. కేవలం గన్ మన్లతోనే గోశాలకు వెళ్లాలని, అనుచరులతో కలిసి వెళ్లవద్దని భూమనకు పోలీసులు షరతు విధించారు. కానీ, పెద్ద సంఖ్యలో అనుచరులతో కలిసి గోశాలకు వెళ్లేందుకు భూమన ఇంటి నుంచి బయటకు రావడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో భూమన, వైసీపీ ఎంపీ రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. వారికి మద్దతుగా రోజా అక్కడకు వెళ్లి నిరసనలో పాల్గొన్నారు. దీనిపై రోజా మాట్లాడుతూ... మీరు చెప్పినట్టుగా గోశాలకు భూమన ఒక్కరినే రమ్మంటే వస్తారని... లేదా మమ్మల్ని అందరినీ రమ్మంటే వస్తామని అన్నారు. గోశాలలోని పరిస్థితి ప్రజలకు తెలవాలని చెప్పారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఏమవుతుందో అందరికీ తెలుసని... చంద్రబాబుకు కూడా ఆ విషయం తెలుసని, పవన్ కల్యాణ్ కు ఈ మధ్యనే కొంచెం అర్థమయిందని అన్నారు.

వివరాలు 2లో..

## మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

### బ్యాంకర్స్ కు మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు

- మంత్రి నాదెండ్ల అధ్యక్షత బ్యాంకర్స్ తో సమావేశం
- రేషన్ కోసం ప్రజలు ప్రతి నెలా ఎదురుచూస్తున్నారని వెల్లడి
- రేషన్ అవసరమైన ప్రజలకు, రైతులకు బ్యాంకర్లు అండగా ఉండాలని విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్: ప్రభుత్వం అందించే రేషన్ కోసం చాలామంది ప్రజలు ప్రతినెలా ఎదురుచూ స్తున్నారని, రేషన్ అందించేందుకు, రైతుకు అండగా నిలబడేందుకు బ్యాంకర్స్ సహకరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ భవన్ లో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన బ్యాంకర్స్ తో సమావేశం జరిగింది. గత ప్రభుత్వం రైతులకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా... 1,674 కోట్ల రూపాయల బకాయిలను వదిలి వెళ్ళిందని అన్నారు. కూటమి ప్రభుత్వం

వివరాలు 2లో..

## ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

- ఇటీవలే ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం
- తాజాగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదంతో గెజిట్‌ను జారీ
- ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు




పెన్ పవర్ డెస్క్: రెండు రోజుల కిందట ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో, ఈరోజు ఏపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసింది. గవర్నర్

వివరాలు 2లో..

## హైకోర్టులో మిథున్ రెడ్డికి కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ

- ఏపీ లిక్కర్ స్కామ్ కేసు
- సిట్ విచారణకు మిథున్ తరపు న్యాయవాదులను అనుమతించిన హైకోర్టు
- ఆడియో, వీడియో రికార్డింగ్ కు ఆదేశాలివ్వాలన్న అభ్యర్థనను తిరస్కరించిన న్యాయస్థానం




పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొం టున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులో కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ తగిలింది. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన రేపు ఉదయం తమ ముందు విచారణకు హాజరుకావాలంటూ సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ఏపీ హైకోర్టులో మిథు న్ రెడ్డి వేసిన పిటిషన్ పై ఈరోజు విచారణ జరిగింది. తనను న్యాయ వాదుల సమక్షంలో విచారించాలనే మిథున్ రెడ్డి విన్నపం పట్ల హైకోర్టు సానుకూలంగా స్పందించింది. విచారణ అధికారులు చేయి చేసుకుని,

వివరాలు 2లో..

## భూమన కుమారుడు అభినయ్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- టీటీడీ గోశాలలోకి అడుగు పెట్టేందుకు యత్నించిన భూమన అభినయ్ రెడ్డి
- ఛాలెంజ్ ను స్వీకరించి వచ్చామన్న అభినయ్ రెడ్డి
- భూమన కరుణాకర్ రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత



పెన్ పవర్ డెస్క్: వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణా కర్ రెడ్డి కుమారుడు భూమన అభినయ్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టీటీడీ గోశాలలోకి అడుగు పెట్టేందుకు యత్నించిన అభినయ్ ను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా అభినయ్ రెడ్డి మాట్లాడుతూ... గోశాలకు రావాలంటూ టీడీపీ చేసిన ఛాలెంజ్ ను స్వీకరించి గోశాలకు వచ్చామని... కానీ, అధికారాన్ని అడ్డం పెట్టుకుని టీడీపీ తమను అడ్డుకుందని విమర్శించారు. సవాళ్లను స్వీకరించి వచ్చినప్పుడు పోలీసులతో తమను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. రమ్మంటారు...

వివరాలు 2లో..

## లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి



- విచారణకు వస్తానని సిట్ అధికారులకు తెలిపిన విజయసాయిరెడ్డి
- విజయసాయి విచారణ కోసం అన్ని ఏర్పాట్లు చేసిన సిట్ అధికారులు
- తాను ఈరోజు విచారణకు రావడం లేదని సమాచారం పంపిన విజయసాయి

పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొట్టారు. ఈ నెల 18వ తేదీన విచారణకు రావాలంటూ విజయసాయికి సిట్ అధికారులు నోటీసులు పంపారు. అయితే, 18వ తేదీన విచారణకు రాలేనని... ఆ రోజున తనకు ముందే నిర్ణయించుకున్న పనులు ఉన్నాయని... తాను ఒక రోజు ముందుగానే 17వ తేదీన విచారణకు వస్తానని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం పంపారు. దీనికి సిట్ అధికారులు అంగీకరించారు. విజయసాయి విచారణ కోసం విజయవాడ పోలీస్ కమిషనర్ ఆఫీస్ లోని సిట్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. సీపీ కార్యాలయం ఎదుట కూడా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. సిట్ విచారణ బృందం కూడా అక్కడకు చేరుకుంది. మధ్యాహ్నం అయినప్పటికీ విజయసాయి అక్కడకు చేరుకోలేదు. విచారణకు విజయసాయి డుమ్మా కొట్టారు. అయితే, కొన్ని

వివరాలు 2లో..

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు...

### 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు



- ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీం తీర్పు
- న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ విమర్శలు
- రాష్ట్రపతిని కోర్టులు ఆదేశించలేవని, ఆర్టికల్ 142 దుర్వినియోగమవుతోందని వ్యాఖ్య
- ఢిల్లీ హైకోర్టు జడ్జి నివాసంలో నగదు పట్టివేత కేసు దర్యాప్తు జాప్యంపై ప్రశ్నలు
- న్యాయమూర్తులపై ఎఫ్ఐఆర్ నమోదుకు ప్రత్యేక విధానాన్ని తప్పుపట్టిన ఉపరాష్ట్రపతి

వివరాలు 2లో..

## 2029 తర్వాత నరేంద్ర మోదీ ఉండేది జైల్లోనే

### 'ఏయ్ మోదీ' అంటూ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు

- బ్రిటీష్ వాళ్లకే భయపడని పార్టీ కాంగ్రెస్ అన్న అద్దంకి దయాకర్
- మోదీ, అమిత్ షా కేడీలు అంటూ ధ్వజం
- దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం మీద కక్ష కట్టారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:2029 తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జైలులోనే ఉంటారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు.

వివరాలు 2లో..




## కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి

- ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్
- కశ్మీర్ ను విస్మరించబోమని పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ పునరుద్ఘాటన
- విదేశాల్లోని పాకిస్థానీయులు దేశ రాయబారులని వ్యాఖ్య
- పాకిస్థాన్ ఏర్పాటు గాథను పిల్లలకు చెప్పాలని సూచన

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

### తవ్వకాలకు ఇంకా సమయం ఉందట.. ప్రస్తుతం టన్నెల్ లో ఏం జరుగుతుందంటే?

శ్రీశైలం ఎడమ కాల్వ సొరంగంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నేటికి సహాయక చర్యలు యాభై ఐదు రోజులకు చేరుకున్నాయి. సొరంగంలోపల నిన్నటి నుంచి తవ్వకాలు ప్రారంభమయినట్లు అక్కడ సహాయక పనులను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు తెిపారు. సొరంగం లోపు బండరాళ్లు, బురదను, టీబీఎం మిషన్ శిధిలాలను తొలగించే ప్రక్రియలో కూడా వేగం అందుకుంది. ఎప్పటికప్పుడు సహాయక బృందాలతో సమీక్షలు జరుపుతూ చర్యలు తీసుకుంటున్నారు. మరో ఆరుగురి మృతదేహాలను వెలికి తీసేంత వరకూ సహాయక చర్యలు కొనసాగుతాయని ఉన్నతాధికారులు చెబుతున్నారు. కానీ అక్కడ పరిస్థితులు మాత్రం అంత అనుకూలంగా లేవు.

**సహాయక బృందాలు...**

ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి, దక్షిణ మధ్య రైల్వేతో పాటు అనేక బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయి. కేంద్రం నుంచి వచ్చి యాభై నాలుగు రోజు ల నుంచి ఇక్కడే ఉన్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కూడా ఈ ఆపరేషన్ ను వీలయినంత మేరకు త్వరగా పూర్తి చేయాలన్న ఛాలెంజ్ ను తీసుకుని పనిచేస్తుంది. అన్ని రకాలుగా ప్రయత్నిస్తుంది. అత్యాధునిక పరికరాలను ఉపయోగించి టన్నెల్ లో పనులు చేపట్టారు. టన్నెల్ లోపల చిక్కుకున్న వారు బతికే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పటికే ప్రమాదం జరిగి యాభై ఐదు రోజులు అవుతుండటంతో బతికే ఛాన్సే లేదు. కనీసం మృతదేహాలు పాడయి పోకముందే వాటిని బంధువులకు అప్పగించాలన్న ఉద్దేశ్యంతో సహాయక బృందాలు పనిచేస్తున్నాయి.

**ఇంకా తవ్వాల్సి ఉంది....**

మరో యాభై మీటర్ల పొడవు, మూడు మీటర్ల ఎత్తులో సహాయక చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే కన్వేయర్ బెల్ట్ ను సిద్ధం చేయడంతో మట్టిని, బండరాళ్లను వేగంగా బయటకు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే టీబీఎం మిషన్ శకలాలను కూడా జాగ్రత్తగా బయటకు తీసుక వస్తున్నురు. దీనికి లోకో ట్రైన్ ను ఉపయోగిస్తున్నారు. లోపల ఉన్న నీటిని తొలగించే ప్రక్రియ కూడా వేగంగా జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి పనుల పరోగతిపై అప్ డేట్ ఇస్తున్నామని, వారి నుంచి సలహాలు తీసుకోవడమే కాకుండా, నిపుణుల సూచనల మేరకు సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ తెలిపారు.

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

- మొదటి పేజీ తరువాయి

జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం అనంతరం ఇందుకు సంబంధించిన గెజిట్‌ను న్యాయశాఖ జారీ చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు ఇచ్చారు. ఇక, ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఇటీవల మీడియాకు తెలిపారు. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయనున్నట్లు ఆయన వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

**గ్రూప్-1 (1% రిజర్వేషన్)**

ఈ గ్రూపులో రెల్లి కులంతో పాటు మొత్తం 12 ఉపకులాలు ఉన్నాయి. వీటికి కలిపి 1 శాతం రిజర్వేషన్‌ను కేటాయించారు.

ఈ గ్రూపులోని ఉపకులాలు: బవురి, చచాటి, చండాల, దండాసి, డొమ, ఘాసి, గొడగలి, మెహతర్, పాకీ, పామిడి, రెల్లి, సాప్రు.

**గ్రూప్-2 (6.5% రిజర్వేషన్**

మాదిగ కులంతో పాటు మొత్తం 18 ఉపకులాలను గ్రూప్-2గా వర్గీకరించారు. ఈ గ్రూపునకు 6.5 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి.

ఈ గ్రూపులోని ఉపకులాలు: అరుంధతీయ, బిందల, చమార్, చంభార్, దక్కల్, ధోర్, గొదారి, గోసంగి, జగ్గాలి, జంబువులు, కొలుపులవాండ్లు, మాదిగ, మాదిగ దాసు, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమగార, సింధోలు.

**గ్రూప్-3 (7.5% రిజర్వేషన్)**

మాల కులంతో పాటు అత్యధికంగా 29 ఉపకులాలు ఈ గ్రూపులో ఉన్నాయి. గ్రూప్-3కి అత్యధికంగా 7.5 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది.

ఈ గ్రూపులోని ఉపకులాలు: ఆది ద్రవిడ, అనముక్, అరయ మాల, అర్వ మాల, బారికి,

బ్యాగర, చలవాది, ఎల్లమలవార్, హొలేయ, హొలేయ దాసరి, మదాసి కురువ, మహర్, మాల, మాల దాసరి, మాల దాసు, మాల హన్నాయి, మాలజంగం, మాల మస్తి, మాల సాలె, మాల సన్యాసి, మన్నే, మండల, సంబన్, యాతల, వల్లువన్, ఆది ఆంధ్ర, మస్తి, మిట్టా అయ్యలవార్, పంచమ.

# కశ్మీర్ ఎప్పటికీ మా జీవనాడి

**పెన్ పవర్ డెస్క్:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ మరోసారి కశ్మీర్ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ తమకు జీవనాడి వంటిదని, దాన్ని ఎన్నటికీ విస్మరించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికలపై పలుమార్లు వ్యతిరేకత ఎదురైనప్పటికీ, కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ తన పాత వైఖరినే కొనసాగిస్తున్నట్లు మునీర్ మాటలు సూచిస్తున్నాయి. కశ్మీర్ అంశంపై తమ వైఖరి చాలా స్పష్టంగా ఉందని మునీర్ పునరుద్ఘాటించారు. "కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం" అంటూ కశ్మీర్‌పై తమ విధానంలో మార్పు లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ వ్యాఖ్యల ద్వారా కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ అంత తేలిగ్గా వదిలిపెట్టదని ఆయన మరోసారి సంకేతాలు పంపారు. ఈ సమావేశంలో విదేశాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను ఉద్దేశించి మునీర్ ప్రసంగించారు. "విదేశాల్లో ఉన్న మీరంతా పాకిస్థాన్ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోవద్దు. హిందువులతో పోలిస్తే మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆశయాలు భిన్నమని మన పూర్వీకులు భావించారు. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం కోసం మన పెద్దలు ఎంతో పోరాడారు. ఈ గాథను తర్వాతి తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం బలంగా ఉంటుంది" అని అన్నారు. దేశంలో ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పెట్టుబడులు రాకపోవచ్చని కొందరు భయపడుతున్నారని ప్రస్తావిస్తూ, "ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా?" అని మునీర్ పరోక్షంగా ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు బలోచిస్థాన్ గర్వకారణమని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

# 2029 తర్వాత నరేంద్ర మోదీ ఉండేది జైల్లోనే

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, నరేంద్ర మోదీ పదవీకాలం 2029 వరకేనని అన్నారు. ఆ తర్వాత ఆయనను తరిమికొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్ర ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెడుతోందని దయాకర్ ఆరోపించారు. "ఏయ్ మోదీ, బీజేపీ మోదీ, బ్రిటిష్ వారికే భయపడని కాంగ్రెస్ ఇది. బీజేపీకి భయపడుతుందని ఎలా అనుకుంటున్నారు? మోదీ, అమిత్ షా కేడీలు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం మీద వీరు కక్ష కట్టారు" అని తీవ్రంగా విమర్శించారు. స్వతంత్ర్య సంగ్రామంలో బీజేపీ పాత్ర ఎక్కడ ఉందో చెప్పాలని నిలదీశారు. సెంటు భూమి, ఇల్లు కూడా లేని గాంధీ కుటుంబం మీద కేసులు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక మోదీపై కేసు పెట్టి జైలుకు పంపలేమా? అని ప్రశ్నించారు. దొంగతనం చేసి రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై కేసులు పెడతారా

అని ధ్వజమెత్తారు. మోదీ వంటి నాయకుడిని ఆరెస్సెస్ దేశానికి ఇచ్చిందని విమర్శించారు. ఆరెస్సెస్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రేమను పంచుతుంటే, మోదీ ద్వేషం పంచుతున్నారని వ్యాఖ్యానించారు. విడగొట్టే మోదీని తరిమికొట్టేది కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. మోదీ ప్రజాస్వామ్య ద్రోహి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో 99 సీట్లు వస్తేనే బీజేపీ భయపడుతోందని, ఇక గెలిస్తే ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

# హైకోర్టులో మిథున్ రెడ్డికి కొంత ఊరట, కొంత ఎదురుదెబ్బ

- మొదటి పేజీ తరువాయి

దుర్భాషలాడే ప్రమాదం ఉందని మిథున్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో, విచారణ సమయంలో మిథున్ తరపు న్యాయవాదులను సిట్ కార్యాలయంలోకి అనుమతించాలని కోర్టు ఆదేశించింది. అయితే, విచారణకు న్యాయవాదులు ఆటంకం కలిగించవద్దని తెలిపింది. విచారణ సందర్భంగా ఆడియో, వీడియో రికార్డు చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న మిథున్ రెడ్డి విన్నపాన్ని కోర్టు తిరస్కరించింది. సీసీటీవీలో కనిపించేలా విచారణ జరపాలని సిట్ ను ఆదేశించింది. ఆడియో, వీడియో రికార్డింగ్ కు అనుమతిని ఇవ్వలేమని పిటిషనర్ కు తెలిపింది. మిథున్ రెడ్డి రేపు ఉదయం 10 గంటలకు విజయవాడ సీపీ కార్యాలయంలోని సిట్ కార్యాలయానికి రావాల్సి ఉంది.

మరోవైపు మిథున్ రెడ్డికి సుప్రీంకోర్టు ఇప్పటికే స్వల్ప ఊరటను కల్పించింది. తాము తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. విచారణకు సహకరించాలని మిథున్ రెడ్డిని ఆదేశించింది.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఆదేశాలు... 'అణు క్షిపణి' అంటూ ఉపరాష్ట్రపతి ఘాటు వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి

భారత ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ న్యాయవ్యవస్థ పనితీరుపై, సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన కొన్ని తీర్పులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి, గవర్నర్‌లు బిల్లులను ఆమోదించడానికి సుప్రీంకోర్టు గడువు నిర్దేశించడాన్ని, అలాగే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీ నగదు పట్టుబడిన ఘటనపై దర్యాప్తు జరుగుతున్న తీరును ఆయన బహిరంగంగా ప్రశ్నించారు. రాజ్యసభ ఇంటర్న్‌ల ఆరవ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ధన్‌ఖడ్, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, రాష్ట్రపతికి కోర్టులు ఆదేశాలు జారీ చేసే పరిస్థితి ఉండకూడదని అన్నారు. "రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని, సంరక్షిస్తానని, కాపాడతానని ప్రమాణం చేసిన రాష్ట్రపతి అత్యంత ఉన్నత స్థానంలో ఉంటారు. అలాంటిది ఇటీవల ఒక తీర్పు ద్వారా రాష్ట్రపతికి ఆదేశాలు జారీ అయ్యాయి. మనం ఎటువైపు వెళుతున్నాం? దేశంలో ఏం జరుగుతోంది?" అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 (సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు) న్యాయవ్యవస్థ చేతిలో 24 గంటలూ అందుబాటులో ఉండే 'అణు క్షిపణి'గా మారిందని, ఇది ప్రజాస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. న్యాయమూర్తులే చట్టాలు చేసే, కార్యనిర్వాహక విధులు నిర్వర్తించే, సూపర్ పార్లమెంటుగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోందని, వారికి చట్టం వర్తించకపోవడంతో జవాబుదారీతనం లోపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

శాసనసభ రెండోసారి ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్ నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని, లేదంటే అవి చట్టాలుగా పరిగణించబడతాయని సుప్రీంకోర్టు తమిళనాడు కేసులో ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రపతి విధులు కూడా ఆర్టికల్ 201 ప్రకారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని ఆ తీర్పులో ధర్మాసనం పేర్కొంది.

మార్చి 14-15 తేదీల్లో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు పట్టుబడిన ఘటనను కూడా ధంకర్ ప్రస్తావించారు. ఈ ఘటన మార్చి 21న ఒక పత్రిక కథనంతో గానీ వెలుగులోకి రాలేదని, ఈ జాప్యం ఆమోదయోగ్యమేనా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు నుంచి అధికారిక సమాచారం వచ్చిందని,

అది తప్పు జరిగిందనే సూచనలు ఇచ్చిందని, విచారణ అవసరాన్ని నొక్కి చెప్పిందని అన్నారు. అయితే, నెల రోజులు గడిచినా ఈ కేసులో పురోగతి లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ దేశంలో ఎవరిపైనైనా, నాతో సహా ఏ రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపైనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు. కానీ న్యాయమూర్తుల విషయంలో మాత్రం నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేని పరిస్థితి ఉంది" అని ధన్‌ఖడ్ అన్నారు. రాజ్యాంగం ప్రకారం విచారణ నుంచి మినహాయింపు కేవలం రాష్ట్రపతి, గవర్నర్లకు మాత్రమే ఉందని, న్యాయమూర్తులకు ఈ రక్షణ ఎలా లభించిందని ఆయన ప్రశ్నించారు. "ఈ ఘటన నా ఇంట్లో జరిగి ఉంటే, దర్యాప్తు రాకెట్ వేగంతో జరిగేది. కానీ ఇప్పుడు కనీసం ఎడ్లబండి వేగంతో కూడా సాగడం లేదు" అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు.

# మా కూటమి ప్రభుత్వానికి సహకరించండి

- మొదటి పేజీ తరువాయి

వచ్చిన తర్వాత రైతులు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలో దాదాపు 24 వేల కోట్ల రూపాయలను చెల్లించిందని చెప్పారు. సంస్కరణల్లో భాగంగా నూతన సాంకేతిక విధానం అవలంబించి ధాన్యం కొనుగోలుకు వాట్సాప్ విధానం ప్రవేశపెట్టిందన్నారు. వాట్సాప్ విధానంలో 17 వేల మంది రైతులు ధాన్యం అమ్మకం జరిపారన్నారు.. ఖరీఫ్ మాసంలో ఆరు లక్షల మంది రైతుల నుంచి 38 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు జరిగిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడంతో వారు ఆనందంగా ఉన్నారన్నారు. అదేవిధంగా రేషన్ పక్కదారి పట్టకుండా రేషన్ మాఫియాపై ఉక్కు పాదం మోపడం జరిగిందని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నూతన సాంకేతిక విధానంతో కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి ప్రతి వేర్ హౌస్ గోడౌన్ వద్ద ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్నామని, కాబట్టి బ్యాంకర్స్ వడ్డీ రేటు తగ్గించుకొని ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.

# లిక్కర్ కేసు... సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

- మొదటి పేజీ తరువాయి

కారణాల వల్ల ఈరోజు విచారణకు హాజరుకాలేక పోతున్నానని సమాచారం పంపారు. విచారణకు ఎప్పుడు వస్తాననేది తెలియజేస్తానని చెప్పారు.

మరోవైపు మద్యం కేసులో గతంలో సీఐడీ విచారణకు హాజరైన సందర్భంగా మీడియాతో విజయసాయి మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు అందిస్తానని చెప్పారు.

# భూమన కుమారుడు అభినయ్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- మొదటి పేజీ తరువాయి

వస్తే అడ్డుకుంటారు... ఇదేనా మీ సంస్కారం? అని మండిపడ్డారు. మరోవైపు తిరుపతిలోని భూమన ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఎంపీ గురుమూర్తితో పాటు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలతో కలిసి గోశాలకు వెళ్లేందుకు బయల్దేరిన భూమనను పోలీసులు అడ్డుకున్నారు. కేవలం గన్ మన్లతోనే గోశాలకు వెళ్లాలని, అనుచరులతో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని కోరారు. ఈ క్రమంలో అక్కడ పోలీసులతో వైసీపీ శ్రేణులు వాగ్వాదానికి దిగారు.

# అమరావతికి వస్తున్న మోదీ... ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన తర్వాతే రావాలి

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ చేస్తున్నది ఘరానా మోసమని షర్మిల అన్నారు. ఏపీకి బీజేపీ ద్రోహం చేస్తోందని విమర్శించారు. పోలవరం ఎత్తు తగ్గించి తీరని అన్యాయం చేసి.. రూ. 15 వేల కోట్లు అప్పు ఇచ్చి రాజధానిని ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. నిజంగా అమరావతిపై మోదీకి చిత్తశుద్ధి ఉంటే 9 ఏళ్లు గాడిదలు కాశారా? అని ప్రశ్నించారు. రాజధాని పనులపై ఒక్కనాడైనా బాధ్యతగా అడిగారా? ఒక్క రూపాయి నిధులైనా అమరావతికి కేటాయించారా? త్రీడీ గ్రాఫిక్స్ అమలు సంగతేంటని చంద్రబాబును ప్రశ్నించారా? గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతుంటే వేడుక చూసింది మీరు కాదా? ఇది తప్పని మీ దత్తపుత్రుడిని ఎందుకు వారించలేదు? అమరావతి రైతుల ఉద్యమం ఢిల్లీ దాకా పాకితే కనీసం స్పందించలేదు.. ఎందుకు? ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు.

ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు చేసి ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకొని రాజధాని శంకుస్థాపనకు వస్తున్నారో మోదీ సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. 10 ఏళ్లు దాటినా రాష్ట్రానికి రాజధాని లేదంటే... ఇందుకు ప్రధాన ముద్దాయి A1 మోదీ, A2 చంద్రబాబు, A3 జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. "ఏపీ నూతన రాజధాని నిర్మాణం విభజన హామీలలో ఒకటి. కేంద్రమే పూర్తి నిధులతో నిర్మించాల్సిన ప్రాజెక్ట్. ఆంధ్రుల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి నిధులు ప్రకటన చేయాలి. 10 ఏళ్లు ప్రత్యేక హెూదా ఇస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. వైజాగ్ స్టీల్ ప్లాంటును సెయిల్ లో విలీనం చేయడంతో పాటు, కడప స్టీల్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు లాంటి పెండింగ్ విభజన హామీలపై మీ వైఖరి తేల్చాలి. పోలవరం ఎత్తు 45 మీటర్లా? లేక 41 మీటర్లకే పరిమితమా? వీటిపై అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న మోదీ క్లారిటీ ఇవ్వాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# 4వ విడత "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"



**వార్డు, గ్రామ పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించాలి**
**- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఏప్రియల్ 17:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ప్రోగ్రాంనకు సంబంధించి ప్రతి నెల 3వ శనివారము - స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులకి ఎస్ఎఎస్ఎ కార్యక్రమం చేపట్టడంపై మునిసిపల్ కమీషనర్ కేతన గార్గ్ తో కలిసి కలెక్టర్ సూచనలు చెయ్యడం జరిగింది. ప్రజలందరికీ తెలిసే విధంగా టాం టాం, మైక్ అనౌన్స్మెంట్ లు చేయించి శనివారం రోజున ఏ ఏ కార్యక్రమాలు ఏ ప్రదేశాలలో జరుగునో స్థానిక ప్రజాప్రతినిధులకి తెలియజేసి ప్రజలందరి భాగస్వామ్యంతో అందరూ పాల్గొనే లాగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, సంస్థలలో నిరుపయోగంగా ఉన్న ఎలెక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని ఉపయోగంలోనికి తీసుకొని రావడంపై దృష్టి సారించడం, వాటిని సమూహ పరచడం చేయాలన్నారు. ఇందు కోసం జిల్లాలో స్టాల్స్ ద్వారా ఈ-వేస్ట్ ను సేకరణ చేస్తున్నట్లు ప్రజలందరికీ విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో, మునిసిపల్ వార్డులలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఏప్రిల్ నెల థీమ్ పై ప్రత్యేక గ్రామసభ నిర్వహించవలెనని స్పష్టం చేశారు. కార్యాలయాలను పూర్తి స్థాయిలో పరిశుభ్రం చేయాల్సి ఉందన్నారు. కంప్యూటర్ సిస్టమ్స్, ప్రింటర్లు, స్కానర్లు, ఇతర మౌలిక సదుపాయాలు శుభ్రం చేయడం, టేబుల్స్, ర్యాక్స్ తదితరాలు చక్కగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కియోస్కో స్టాల్స్ ఏర్పాటు, ఆయా ప్రాంతాల్లో ఎలెక్ట్రానిక్ వ్యర్థాలు ఒక చోట సేకరించవలసి ఉంటుందన్నారు. అన్ని మేజర్ పంచాయతీల్లో, మండల ప్రధాన కార్యాలయాలలో కార్యాలయాలు, సంస్థలు ప్రజల నుండి ఈ-వేస్ట్ సేకరించవలసి ఉంటుందన్నారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఈ వేస్ట్ జనరేట్ చేసే సంస్థలు, ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని, అవగాహన పెంచుకోవడమే కాకుండా, సరియైన విధానంలో ఈ వేస్ట్ వ్యర్థాలను సరియైన విధానంలో పారవెయ్యడం తమ బాధ్యతగాలి స్వీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకై కృషి చెయ్యడం, అందుకు అనుగుణంగా ప్రచార కార్యక్రమాలను, ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రదర్శనలు ద్వారా అందరికీ అవగాహన కల్పించవలెను. అందులో భాగంగానే ఈ వేస్ట్ వల్ల ఆరోగ్యం, పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ఏదో మొక్కుబడిగా కాకుండా ఒక ఉద్యమ స్ఫూర్తితో కూడిన ఈ వేస్ట్ కు సంబంధించిన ప్రతి గ్రామ పంచాయితీలలో అవగాహన ర్యాలీలు, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించవలెనని మునిసిపల్ కమీషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. జిల్లాలో గుర్తించిన ఈ వేస్ట్ స్క్రాప్ డీలర్లు ద్వారా ఈ వ్యర్థాలు సరియైన విధానంలో పారవేయడం, నిర్మూలన చర్యలు తీసుకొనడం చేపట్టాల్సి ఉందన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ధనమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి సుభాష్





**కాజులూరు,పెన్ పవర్,ఏప్రిల్ 17:** మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో గురువారం జరిగిన శ్రీ ధనమ్మ తల్లి తీర్థ మహోత్సవా లకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హాజరై ధనమ్మ తల్లిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు ధనమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ప్రజలకు తీర్థ మహోత్సవాలు ఎంతో సంతోషం కలిగిస్తాయని గుర్తు చేశారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, డాక్టర్ చుంద్రు వీర్రాజు చౌదరి, కోకా హరి, కూటమి నాయకులు ధనమ్మను దర్శించుకున్న వారిలో ఉన్నారు.



## చంద్రబాబు పాలన స్వర్ణ యుగం: రాష్ట్ర మంత్రి నిమ్మల

**జగన్ గత ఐదేళ్ల పాలన చీకటిమయం.. రైతులకు చేసిన మేలు శూన్యం**

**రూ.1. 71 కోట్లతో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి**



**పెనుమంట్ర(పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ - 17:** ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్వర్ణ యుగమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.మన రైతు.. మన రామానాయుడు కార్యక్రమంలో భాగంగా రూ. 1.71 కోట్లతో పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల, బల్లిపాడు గ్రామాల్లో పంట కాలవల వెంబడి గ్రావెల్ రహదారుల నిర్మాణ పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. కోట్లాది రూపాయలతో రైతులకు మేలు జరిగే పనులు కోట్లాది చేపడుతున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి మోదీల నాయకత్వాలు వర్ధిల్లాలంటూ జిందాబాద్ మంత్రి రామానాయుడు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత జగన్ ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చీకటమైయితే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన స్వర్ణయోగంగా మారిందని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో రైతాంగానికి ఎటువంటి మేలు జరిగిందే లేదన్నారు.రాష్ట్ర బడ్జెట్లో జలవనరుల శాఖకు రూ.18,019 కేటాయింపు జరిగిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా లష్కర్లకు, జగన్ ప్రభుత్వం ఎగ్గొట్టిన జీతం బకాయిలు చెల్లించడానికి రూ. 6.57 కోట్లు చంద్రబాబు విడుదల చేశారన్నారు.చీకటి ఒప్పందాలతో అంతర్జాతీయ స్థాయిలో అపఖ్యాతి పాలైన జగన్, విద్యుత్ బిల్లులపై మాట్లాడడం చూస్తే, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు.

**ప్రజా బహిష్కరణలో జగన్..**

ప్రజా బహిష్కారానికి గురైన జగన్, అసెంబ్లీకి ఎగ్గొట్టి తన తప్పుడు అవినీతి పత్రిక సాక్షి, ఛానల్, ద్వారా అబద్ధ ప్రచారాలు చేసి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నాడని తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం లో 9 నెలల కూటమి ప్రభుత్వంలో పంట కాలముల వెంబడి 130 వరకు గ్రావెల్ రహదారుల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టబోతున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లను గత వైసిపి ఐదేళ్లలో పట్టించుకోకపోవడంతో మళ్లీ ఇప్పుడు మా ప్రభుత్వమే వేస్తుందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ సర్పంచ్ %దీ. ు%, ఇందిరదేవి, దిడ్ల మని వజ్రం, ఇంటి శ్రీరాములు, నడపన శ్రీనివాస్, దండు కాసిరాజు, పడమట మావుళ్ళ, పనమట సత్యనారాయణమూర్తి, అయినపర్తి వెంకటేశ్వరరావు, అంగర బాబురావు, మంద నాగమణి, మద్దుకూరి విజయలక్ష్మి, మామిడి రత్నకుమారి, సాధనల ఉదయ భాస్కర్, వడ్డే సోమ చంద్రశేఖర్, కోటిపల్లి చిన్నబాబు,గన్నబత్తులు గణేష్, రక్కాల పృథ్వి రాజు, గన్న బత్తుల శ్రీనివాస్, మేడపాటి రమేష్,నాగేశ్వరరావు, గరుగు గోపి నీలం నారాయణమూర్తి, బోడపాటి కాశీ విశ్వనాథం, కొండేటి నరేష్, గరుగోపి, ఇంటి వెంగళరావు, బల్ల వాసు నడపన మధుసూదన్ రావు, బొప్పన హరి కిషోర్ కోడి విజయభాస్కర్, పాములు రజని కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శివాలయ స్థలం ఆక్రమించిన పూజారి...

- ఆక్రమణలకు కూల్చివేసిన
- అధికారులు...



**అనపర్తి పెన్ పవర్ ఏప్రిల్ 17.** గుడిని, గుడి స్థలాన్ని కాపు కాయాల్సిన పూజారే శివయ్య స్థలాన్ని కబ్జా చేసి కట్టడాలను నిర్మించుకుని దర్జాగా కొంతకాలం నుంచి అనుభవిస్తూ వచ్చాడు. ఆలయ నిర్మాణానికి అడ్డుగా ఉంది ఆ కట్టడాన్ని తొలగించవయ్యా మహానుభావా అంటూ గ్రామ పెద్దలు ప్రముఖులు, అభ్యర్థించినప్పటికీ ససే మీరా అంటూ వంటి కాలు పై లేచి శాపనార్థాలు పెడుతున్న ఆ పూజారి అక్రమ కట్టడాన్ని దేవస్థానం రెవెన్యూ అధికారులు కలిసి గురువారం తొలగించారు. అనపర్తి మండలం రామవరం గ్రామంలో జీవోద్ధరణ చేయాలనే ఆలోచనతో గ్రామస్తులు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, హైకోర్టు అడ్వకేట్ నల్లమిల్లి శివారెడ్డిలు కలిసి దేవాదాయ ధర్మాదాయ శాఖ తో మాట్లాడి కోటి 52 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం 12 సెంట్లు భూమిలో ఉంది. నూతనంగా నిర్మించే ఆలయానికి ఉన్న స్థలం సరిపోకపోవడంతో పూజారిగా చెప్పబడుతున్న బాదంపూడి శ్రీనివాస శర్మ ఆక్రమణలో ఉన్న స్థలం ఇవ్వాలంటూ అభ్యర్థించిన పట్టించుకోలేదు.

సుందరమైన ఆలయాన్ని నిర్మాణం చేయాలని తలంపుతో పూజారి ఇబ్బంది పెడుతున్నా వేచి చూచే ధోరణిలోనే కొంతకాలం నిరీక్షించారు. "మొగుణ్ణి కొట్టి మొగసాల" ఎక్కిన చందంగా దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు వద్దకు వెళ్లి తన నివాసాన్ని గుడి నిర్మాణం పేరుతో తీసుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ భార్య అమ్మాజీ పేరుతో ఫిర్యాదు చేయడం, ఆ ఫిర్యాదు మేరకు దేవస్థానం, రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించడంతో చేసిన కబ్జా, ఆక్రమణలు బయటకు వచ్చాయి. అతను కట్టిన అక్రమ కట్టడం పూర్తి ఆక్రమణలో ఉండటంతో పాటు, గ్రామకంఠంలో నివాసం ఉంటున్న అతని పింకుటింట్లో కూడా మూడున్నర అడుగుల శివాలయం స్థలం ఆక్రమించుకుని ఉన్నట్లు తేలింది . దీనితో గ్రామస్తులందరూ స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని ఆశ్రయించి కబ్జా కాబడిన శివాలయ స్థలాన్ని విడిపించాలని మొర పెట్టుకోవడంతో ఆయన ఆదేశాల మేరకు అధికారులు ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. సనాతన ధర్మాలను, హైందవ సంస్కృతిని కాపాడాల్సిన పూజారే గుడి నిర్మాణమే జరగకూడదని కుయుక్తులు పన్నుతున్న శ్రీనివాస శర్మకు తగిన శాస్తి జరిగిందని గ్రామస్తులు బహిరంగంగానే చెపుకుంటున్నారు. ఆక్రమణలకుల్చివేత కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇనస్పెక్టర్, శివాలయం ఈవో, ఎస్సై ఎల్ శ్రీను నాయక్, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓఎన్జీసీ అధికారులు భూములిచ్చిన రైతులను నిలువునా ముంచేశారు.

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 17:**తమ భూములను లీజుకు తీసుకుని తమ భూముల్లో ఉన్న కోట్లాది రూపాయల విలువైన సహజ వాయువు నిక్షేపాలను తీసుకునిపోయి,తమను మాత్రం ఓఎన్జీసీ అధికారులు నిలువునా ముంచేస్తున్నారని పెదపళ్ల, తదితర గ్రామాలలో ఓఎన్జీసీ కార్యకలాపాల నిమిత్తం భూములు లీజుకు ఇచ్చిన రైతులు ఓఎన్జీసీ అధికారుల ఎదుట తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కొత్తూరు సెంటర్లో ఓఎన్జీసీ, కాలుష్య నియంత్రణ బోర్డు ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, రామచంద్రపురం ఆర్డీవో అఖిల సమక్షంలోనే ఓఎన్జీసీకి భూములిచ్చిన రైతులు ఓఎన్జీసీ అధికారులు తీరుపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రైతుల తరపున పెదపళ్ళకు చెందిన తెదేపా నాయకుడు సలాది నాగేశ్వర్రావు మాట్లాడుతూ ఓఎన్జీసీ అధికారులు తమకు లీజుకు భూములిచ్చిన రైతులను నట్టేట ముంచేస్తున్నారన్నారు. ఒకసారి భూములు లీజుకు తీసుకున్నాక బయట లీజు ధరలు పెరిగినా వీరు మాత్రం పాత లీజునే చెల్లిస్తున్నారన్నారు. ఓఎన్జీసీ అధికారులు రైతుల నుంచి భూములు తీసుకున్నాక ఆ రైతులకు ఏ అవసరం వచ్చినా భూమిని అమ్ముకోవడానికిగానీ, ఎవరి వద్దనైనా తనఖా పెట్టుకుని రుణం తెచ్చుకోవడానికి గానీ ఉండడం లేదన్నారు. ఆఖరికి బ్యాంకులు సైతం రుణాలు ఇవ్వడం లేదన్నారు. భూములకు సంబంధించి ఏదైనా అంశాన్ని నివేదించుకుందామనుకుంటే ఓఎన్జీసీ అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండరని, పోనీ రాజమహేంద్రవరం వెళితే అక్కడ సైతం అందుబాటులో ఉండరని, ఒక అధికారిని కలిస్తే పై అధికారి వద్దకు వెళ్లమని, ఆ అధికారి వద్దకు వెళితే ఇంకా పై అధికారి వద్దకు వెళ్లమని చెబుతారని, ఇలా రైతులను నానా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. స్వయంగా తన కుటుంబసభ్యులకు సైతం ఈ పరిణామం ఎదురైందన్నారు. ఓఎన్జీసీ అధికారులు ఇలా లీజుల పేరుతో తమను ఇబ్బందులు పెట్టే బదులు భూసేకరణ చట్టం ప్రకారం తమకు పరిహారం ఇచ్చి భూములను కొనుగోలు చేయాలని సూచించారు. ఓఎన్జీసీ అధికారులు సహజవాయువు తీసుకుని వెళ్లిన తరువాత లీజు ముగిసిన తరువాత తమ భూములు వ్యవసాయ యోగ్యంగా ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓఎన్జీసీకి భూములిచ్చిన చిన్న, సన్నకారు రైతుల స్థితి అగమ్యగోచరంగా ఉందని, వారి ఇంట్లో ఏవిధమైన అవసరానికి చివరకు వైద్యఖర్చుల నిమిత్తమైనా, పిల్లల చదువుల నిమిత్తం అయినా సదరు భూమిని అమ్ముకోవడానికి ఉండటం లేదని అన్నారు. అనంతరం రైతులంతా కల్సి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఓఎన్జీసీ అధికారులకు అందజేశారు.



## జీడి మామిడి పిక్కల కొనుగోలు కేంద్రం పరిశీలన



**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 17:**గంగవరంలో వందన వికాస్ కేంద్రం ద్వారా ఏర్పాటుచేసిన జీడి మామిడి పిక్కల కొనుగోలు కేంద్రాన్ని గురువారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం పరిశీలించారు. గిరిజన రైతాంగం దళారులను నమ్మి మోసపోకుండా ఉండేందుకే జీడి మామిడి పిక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . గిరిజనులు పండించే జీడి మామిడి పిక్కలకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని క్షేత్రస్థాయిలో మహిళా సంఘాల ప్రతినిధులు వెలుగు సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట వెలుగు ఎపిఎం షణ్ముఖరావు మార్కెటింగ్ టీం ఉదయ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నేటి మీకోసం రద్దు-జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 17 :** రేపు శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రభుత్వ సెలవు దినం పురస్కరించుకొని ప్రతి శుక్రవారం పాడేరు ఐటీడీఏలో జరగనున్న ప్రజా ఫిర్యాదుల విభాగం మీకోసం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలెవరు ఫిర్యాదులు విజ్ఞాపనలు అందజేయడానికి ఆరోజు రావద్దని కలెక్టర్ సూచించారు

# ఇంటర్ పరీక్షా ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన జ్యోతుల సాయి జ్యోతి

**సత్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 17 :**పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జ్యోతుల సాయి జ్యోతిని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 983 మార్కులు సాధించి కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి స్థానం సాధించిన సందర్భంగా గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సాయి జ్యోతి సత్కరించి రూ. పదివేల చెక్కును అందజేశారు. ఇదే పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సాయి జ్యోతికి సూచించారు. సాయి జ్యోతి చదువుకోవడానికి చక్కటి ప్రోత్సాహన్ని అందించిన తల్లిదండ్రులను, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నీతిపూడి గోవిందు, తల్లిదండ్రులు సత్తిబాబు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి




**కాజులూరు, పెన్ పవర్, ఏప్రిల్:17:**కాజులూరు మండల పరిధిలోని సీహెచ్ వోలు గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తమ ఉద్యోగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పరిష్కరించా లంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా జీతభత్యాల విషయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వాపోయారు. తమకుఉద్యోగ భద్రత కల్పించి, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలని డిమాండ్ చేశారు. పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధరించి, ఈపీఎఫ్ పునరుద్ధరించాలని కోరారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌజన్యకు అందజేశారు. నిరసన కార్యక్రమంలో సిహెచ్ ఓ లు పాల్గొన్నారు,

# మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



**కాజులూరు, పెన్ పవర్, ఏప్రిల్ 17:** మండలంలో దాళ్వా ధాన్యం కొనుగోలు నిమిత్తం మండలంలో 21 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ గురువారం మీడియాకు తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక రైతులు గమనించాలని సూచించారు. రైతులందరూ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర 75కేజీల బస్తాకి రూ. 1725/- మద్దతు ధర ఉందన్నారు. రైతులు ఎవరు కూడా తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మవద్దని మండల వ్యవసాయ అధికారి ఏవో కోరారు. ఇంకా పూర్తి వివరాలకు మండలం లోని రైతు సేవ కేంద్రాల్లోని వ్యవసాయ సహాయ కులుని గాని, ధాన్యం కొనుగోలు సిబ్బందిని గానీ సంప్రదించాలని ఆయన రైతులకు సూచించారు.

## చీదరాల మధు బాబు చేతులమీదుగా ఇరవై రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:17:**ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం

పంచాయతీ నరసింగాపురం గ్రామంలో మధ్యాహ్నపు సత్యనారాయణ అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబం ఉండటానికి ఇల్లు కూడా లేకపోవడంతో ఒక నిరుపేద కుటుంబానికి జనసేనపార్టీ ఆర్థిక సహాయం అందించడం జరిగింది, మధ్యాహ్నపు సూరిబాబు కుటుంబానికి, చింతలపూడి మండల జనసేనపార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు, చేతుల మీదుగా ఇరవై రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సహాయం అందించడంలో ముందుండి నడిపించిన నల్లగోపు సూర్యచంద్రరావు, మాదాసు రాంబాబు, ప్రగడవరం గ్రామపార్టీ అధ్యక్షులు కోసాన చంద్రబాబు మధ్యాహ్నపు వెంకన్న మరియు నరసింగపురం గ్రామ జనసేనపార్టీ నాయకులందరూ కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు ఏ జి యస్ కుమార్, మాదాసు అజయ్, తోట ప్రసాదు, బంటు లక్ష్మణరావు, కాలాబత్తుల రాజేష్, గ్రామ పార్టీ నాయకులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# రైతు మిర్చి నడ్డి విరిచారు. మద్దతు ధర మాట దేవుడెరుగు.

- అసలేకే నష్టాలు.
- మండిపడ్డ ఏపీ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ కామన.




**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 17 :**రాష్ట్రంలో మిర్చి రైతు పరిస్థితి దయనీయంగా వుందని ఏపీ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మెన్ కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానం వల్ల రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మిర్చి రైతు నడ్డి విరిచారని మండి పడ్డారు. కనీస మద్దతు ధర లేక పోగా అసలు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ముఖ్యం గా గుంటూరు మిర్చి యార్డు లో రైతులు విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అక్కడి రైతులు ఆందోళన చేస్తే ముఖ్య మంత్రి చంద్రబాబు వారిని పిలిచి మద్దతు ధర కు కొనేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. రెండు నెలలు అవుతోందని దీనిపై ఇప్పటికీ ఎలాంటి చర్యలు లేవని విమర్శించారు. మార్కెట్ ఇంటర్ వెక్షన్ స్కీమ్ కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాల్ కు రూ 11,781 కు కొనుగోలు చేయాల్సి వుందన్నారు. వాస్తవానికి ఇప్పటికీ ఈ ధరకు మార్కెట్ శాఖ ద్వారా కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. కిలో కూడా కొనలేదని ఆరోపించారు. కాగా రైతుల వద్ద దళారులు రు ఆరువేల నుండి రు తొమ్మిది వేలకు కొంటున్నారని తెలిపారు. దీంతో సగానికి సగం రైతు నష్ట పోతున్నడని అవేదన వ్యక్తం చేశారు. మిర్చి రైతు కు కనీసం మద్దతు ధర రావడం లేదని పేర్కొన్నారు. మిర్చి కొనాల్సిన అధికారుల జాడ లేదన్నారు. ఇటీవల రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. గుంటూరు మిర్చి యార్డు కు సచివాలయం అతి దగ్గర గా వున్న కనీసం పట్టించుకోక పోవడం ఈ కూటమి ప్రభుత్వం కు రైతులపై వున్న ప్రేమ అర్ధమవుతుందని ఎద్దేవా చేసారు. రైతులని తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర కు వెంటనే కొననాలని లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు పక్షాన పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# జిల్లా కలెక్టర్లు ఎస్పీలతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్



- పాల్గొన్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 17 :**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ గురువారం అమరావతి సచివాలయం సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ కు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక, త్రాగునీటి సరఫరా, ఎంఎస్ఎమ్ఈల సర్వే, నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ కె. విజయానంద్ చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి వి రవికుమార్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఏపీఈపీడీసీఎల్ ఈఈ జి. ప్రసాద్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి లకు నామినేటడ్ పదవులు కేటాయించాలి





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:17:**ఏలూరు జిల్లా చింతలపూడి మండలం నామినేటెడ్ పదవుల్లో 34 శాతం బీసీ లకి కల్పించాలని లింగపాలెం మండలం బీసీ సెల్ అధ్యక్షులు పిల్లల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేసేరు. చింతలపూడి మండలంలో వి కే య%శ్రీ% ఫంక్షన్ హాల్ వద్ద బీసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అంటేనే బీసీ లు అని బీసిలు అంటేనే తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా టీడీపీ పార్టీ కి అంకిత భావంతో పనిచేస్తున్నామని తెలిపారు. అదే విధంగా చింతలపూడి నియోజకవర్గం లో లక్ష మంది బీసీ ఓటింగ్ ఉందని, ఎస్సీ లు లక్ష ఓటింగ్ ఉందని, బీసీ లు ఎక్కువ ఉన్నారు కాబట్టి బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నాలుగు మండలం అధ్యక్షులు లలో మూడు టీడీపీ మండలం అధ్యక్షులు పదవులు బీసీ లకు ఇవ్వాలని, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఎఎంసీ చైర్మన్ పదవి బీసీ లకి కేటాయించలని కోరారు. ఈ కార్యక్రమం లో దాసరి శ్యామ్ సుందర్ శేషు సాయిల సత్యనారాయణ, కొప్పెర్ల నాగరాజు ,పిల్లల శ్రీనివాస్ యాదవ్ ,మరిదు వెంకట్రావు ,చెన్ను శ్రీనివాస్ యాదవ్ ,కొండిబోయిన యువరాజు ,తాళం సోంబాబు ,చింతపల్లి నాగు ,కొండు బోయిన సురేష్, చింతలపూడి నియోజకవర్గ నాలుగు మండలాల బీసీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలి




**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్:17:**సీతానగరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో పనిచేయుచున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తమ ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏ.పీ.ఎం.సీ.ఏ యూనియన్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తమకు చెల్లిస్తున్న వేతనాల విషయంలో అనేక సమస్యలు ఉన్నాయని ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం తమకుఉద్యోగ భద్రత కల్పించాలని, నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులతో సమానంగా 23% వేతన సవరణ చేయాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధరించాలని, ఈపీఎఫ్ పునరుద్ధరించాలని, క్లినికల్ బకాయిలు వెంటనే చెల్లించాలని, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అమలు చేయాలని, తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సదరు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఏవికే చైతన్య సమర్పించారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ లు ఎస్ కె. మౌనిక బి. చంద్రశేఖర్, ఎస్.కె. చాంద్ భీ, బి. స్వరూప, స్పందన, నాగ శ్వేత, అరుణ, ప్రశాంతి, చిన్నారి స్వప్న మొదలవారు పాల్గొన్నారు,

# టిడిపి హయం లోనే టిటిడి అభివృద్ధి-ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 17 :**టిడిపి హయాంలోనే తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.

తిరుపతి శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన గురువారం రెండవ రోజు రాష్ట్ర అంచనాల కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత టిటిడి ఇ.ఒ జె. శ్యామల రావు, ఎడిషినల్ ఇ.ఒ సి. హెచ్. వెంకయ్య చౌదరి, జె.ఇ.ఒ వి. వీరబ్రహ్మం లు చైర్మన్ వేగుళ్ళ కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ సమావేశంలో కమిటీ మెంబర్లు, అధికారులతో కలసి వేగుళ్ళ పలు అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా చైర్మన్ వేగుళ్ళ కు అధికారులు బడ్జెట్ వివరాలు తెలియజేశారు. అనంతరం వేగుళ్ళ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలలలోనే తిరుమలను మరింత అభివృద్ధి చేశామన్నారు. గతంలో తిరుమల కొండపై ఎక్కడికి వెళ్ళిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి నామ స్మరణ వినపడేదని కాని గత కొన్ని సంవత్సరాల నుండి స్వామి నామ స్మరణ వినపడటం లేదని పేర్కొన్నారు. గతంలో మాదిరిగా తిరుమల కొండంతా స్వామి వారి నామ స్మరణ వినపడే విధంగా పున:రుద్దరించాలన్నారు. అదే విధంగా భక్తులకు ఇచ్చే వసతి రూములలో శ్రీ వారి చిత్రపటం ఉండేదని అవి కూడా ఇప్పుడు చాలా వసతి గృహాలలో కనపడటం లేదని పేర్కొన్నారు. ప్రతీ వసతి రూములో ఆ చిత్రపటాన్ని కూడా పున:రుద్దరించాలని టిటిడి అధికారులకు అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు సూచించారు.

# ఏడిద పాఠశాల ఆదర్శం. ఇంటర్ టాపర్ లకు సత్కారం.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 17 :**జిల్లా లో అత్యున్నత ఫలితాల సాధనలో ఏడిద జెడ్పీ ప్లస్ పాఠశాల ఆదర్శమని జిల్లా విద్యా శాఖ అధికారి సలీం బాషా పేర్కొన్నారు. ఇంటర్ మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సలీం భాషా సత్కరించారు. విద్యార్థుల ప్రవేశాలు , పాటశాల ఆకర్షణ వారోత్సవాలలో భాగంగా ఏడిద జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సలీం భాషా గురువారం సందర్శించారు. బడి ఆకర్షణ వారోత్సవాల ప్రాధాన్యత విద్యార్థులు ఉపాధ్యాయులకు వివరించారు. పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రగతిని సమీక్షించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉందన్నారు. పాఠశాల విజయానికి కారణమైన ప్రధానోపాధ్యాయుల పనితీరును అభినందించారు. ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా ఇంటర్ లో స్టేట్ ఫస్ట్ సాధించిన పంతం రమ్యశ్రీ (433/ 440), ఇంటర్ సెకండియర్ ఐదు లక్షల నగదు బహుమతి సాధించిన స్టేట్ బెస్ట్ మార్క్ సాధించిన కొమ్ము శైలజ (946/1000) ను సెకండ్ ఇయర్ బైపిసి లో కాలేజీ ఫస్ట్ బాదంపూడి సత్య శ్రీ (869/1000) లను జిల్లా విద్యాశాఖ అధికారి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నాయుడు రామచంద్రరావు, సోమిరెడ్డి గ్రామ సర్పంచ్ బూరిగా ఆశీర్వాదం, మాజీ సర్పంచ్ చిలుకూరి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు ముంగర వెంకటరాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజలకు చింతలు లేకుండా చేయడమే చింతమనేని ప్రభాకర్ జీవిత లక్ష్యం



**దెందులూరు, పెన్ పవర్, ఏప్రిల్:17:**ఏలూరు జిల్లా దెందులూరు సమస్త ప్రపంచానికే ఆధ్యాత్మిక కేంద్రం భారత దేశం అని మొందూరు లోని శ్రీయజ్ఞ వల్క్య రాజాశ్రమం అభివృద్ధికి సహకరిస్తాం అని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు,పెదవేగి మండలం మొందూరు లోని శ్రీ యాజ్ఞవల్క్య రాజాశ్రమము 67వ వార్షికోత్సవ వేదాంత మహాసభల్లో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆశ్రమంలో గురువారం నాడు జరిగిన పంచమ వేదాంత సభలను దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఆశ్రమంలో జరుగుతున్న వేదాంత సభలో పాల్గొనటానికి దేశ నలుమూలల నుంచి విచ్చేసిన పీఠాధిపతులను, మఠాధిపతులను, ధార్మిక సంస్థల ప్రతినిధులను, స్వామీజీలను, పండితులను దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఘనంగా సత్కరించారు,కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ రాజాశ్రమం పీఠాధిపతులైన శ్రీ అభినవ వివేకానంద శ్రీ కృష్ణ చరణానంద భారతీ స్వామీజీ వారు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీకృష్ణ చరణానంద భారతీ స్వామీజీ వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే తమ ప్రథమ కర్తవ్యంగా, దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పేద బడుగు బలహీన అణగారిన వర్గాలకు చింతలు లేకుండా సంక్షేమ పాలనను అందించడమే చింతమనేని ప్రభాకర్ ఏకైక లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని, అటువంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండటం దెందులూరు నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావించవచ్చని అటువంటి చింతమనేని ప్రభాకర్ దేవుడి సహకారం మరింత ఉండాలని కోరుకుంటున్నట్లు శ్రీ కృష్ణ చరణానంద భారతి స్వామీజీ వారు తెలిపారు,ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "మన భారత దేశం సమస్త ప్రపంచానికే ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని, అటువంటి ఆధ్యాత్మికతను సనాతన ధర్మాలను నేటి ప్రజలకు మరింత చేరువ చేసేలాగా హిందూ ధర్మ పరిరక్షణ కోసం నిత్యం కృషి చేస్తున్న పీఠాధిపతులకు , మఠాధిపతులకు, ధార్మిక సంస్థల ప్రతినిధులకు, స్వామీజీలకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. మొందూరులోని శ్రీ యాజ్ఞవల్క్య రాజాశ్రమము 67వ వార్షికోత్సవ వేదాంత మహాసభల్లో పాల్గొనడం ఎంతో గర్వకారణంగా ఉందని, ఈ సభల్లో పాల్గొనటానికి దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రతి ఒక్కరిని కూడా అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఆశ్రమం అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, వచ్చే 68వ వార్షికోత్సవం నాటికి ఆశ్రమానికి పటిష్టమైన రహదారిని కూడా నిర్మించి సహకరిస్తామని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజాశ్రమ పీఠాధిపతులు, స్వామీజీలు మఠాధిపతులు భక్తులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలవరం ప్రాజెక్టులో రెండో రోజు కొనసాగిన మట్టి నాణ్యత పరీక్షలు



**పోలవరం, పెన్ పవర్, ఏప్రిల్:17:**ఏలూరు జిల్లా పోలవరం పాల్గొన్న కేంద్ర బృందం సభ్యులు, జలవనరుల శాఖ అధికారులు పోలవరం ప్రాజెక్టు పరిధిలో మట్టి నాణ్యత పరీక్షలు రెండో రోజు గురువారం కూడా కేంద్ర నిపుణుల బృందం చేసింది. సెంట్రల్ మెటీరియల్ అండ్ సాయిల్ రీసెర్చ్ సెంటర్ నిపుణులు బి. సిద్దార్థ హెడావో, విపుల్ కుమార్ గుప్తా, జలవనరుల శాఖ అధికారి నిర్మల తదితరులు రెండోరోజు దండంగి, పోలవరం జల విద్యుత్ కేంద్రం పరిసరాలతో పాటు పలు ప్రాంతాల్లో మట్టి నమూనాలు సేకరించారు. ఈ మట్టిని స్థానికంగా లేబరేటరీలో పరీక్షించడం తో పాటు, మరింత సూక్ష్మంగా తమ కేంద్ర కార్యాలయం లో పరీక్షించేందుకు సేకరించారు. స్థానికంగా, సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ సెంటర్ లో నిర్వహించే పరీక్షల్లో వచ్చిన ఫలితాల ఆధారంగా పోలవరం ప్రాజెక్టులో అవసరమైన ప్రాంతాల్లో అవసరమైన మేర ఈ మట్టిని వినియోగిస్తామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. మట్టి నాణ్యతా పరీక్షల్లో జలవనరుల శాఖ డీఈ వి.నిర్మల, ఈఈ డి శ్రీనివాసులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 17:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని గజ్జరం గ్రామంలో వెల్ కేర్ యూత్ ఆధ్వర్యంలో గొప్ప భోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ఏప్రియల్ 14న జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో భాగంగా వక్తృత్వ పోటీలో విజేతలైన చిన్నారులకు సర్పంచ్ గండి రాంబాబు వారికి బహుమతులు అందజేశారు.విజేతలైన చిన్నారులకు పెద్దలు పిట్టా శ్రీనివాస్, మరిచర్ల శ్రీనివాస్, పాలపర్తి రమణ, బోడిగడ్ల గోవిందు వారి చేతుల మీదుగా సర్పంచ్ రాంబాబు అధ్యక్షతన బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అనంతరం పాతపేటలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సుమారు 1500 మందికి భోజనాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ భోజనాలలో చుట్టు ప్రక్క గ్రామాల అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, గజ్జరంలో ఉన్న యువకులు కుల మతాలకు అతీతంగా పాల్గొని ఇంత చక్కని ఏర్పాట్లు చేసిన వెల్ కేర్ యూత్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమం ఎంతో సజావుగా, సక్రమంగా జరిగినతీరు చూసి అక్కడికి వచ్చిన పోలీస్ వారు సైతం వెల్ కేర్ యూత్ వారికీ, గ్రామ సర్పంచ్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# జేఎన్టీయూకే లో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు







**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 17 :**జెఎన్టియుకె ప్రాంగణంలో గురువారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు యూసీఇకె క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్ పి జి. బిందు మాధవ్ విచ్చేయగా, గౌరవ అతిథిగా హైదరాబాద్ లోని కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ జిఎస్టి విభాగం ఇన్స్పెక్టర్, భారత బీచ్ వాలీబాల్ టీమ్ కెప్టెన్ ,అంతర్జాతీయ వాలీబాల్, బీచ్ వాలీబాల్ క్రీడాకారుడు ఎం.సిహెచ్.ఆర్. కృష్ణంరాజు హాజరు కాగా ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్ ప్రసాద్,రెక్టార్ ప్రొ. కెవి. రమణ, ఇంచార్జ్ రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, ఓఎస్డి ప్రొ.డి. కోటేశ్వరరావులు వేదికనలంకరించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్ రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా యుపిఇకె వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొ. ఎం. స్వరూపారాణి, ప్రొ.జీవియస్ఆర్ దీక్షితులు,యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్ కుమార్ లు కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి జి. బిందు మాధవ్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొనే వారి సంఖ్యను చూసి భయపడుతున్నారని, కానీ ఉన్న ఉద్యోగాల్లో మనకు కావాల్సింది ఒకటేనని గుర్తు చేసుకుని విజయం సాధించాలన్నారు.వృత్తిరీత్యా ఆరోగ్యరీత్యా మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు క్రీడలు దోహదపడతాయని, క్రీడల ద్వారా మన జీవిత గమనం మారుతుందన్నారు. క్రీడలు, సంగీతం నేర్చుకున్నట్లయితే మన నడవడిక, వైఖరి సానుకూల ధోరణి వైపు మారుతుందని విద్యార్థులకు సూచించారు.మనం ఏ పని చేస్తున్నామో దాన్ని ఏకాగ్రతతో చేస్తే ఓటమి చవిచూసినా ప్రయత్నిస్తూ ఉంటే విజయం దానంతట అదే వస్తుందని,దానికి గొప్ప ఉదాహరణ క్రీడలేనన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ధైర్యంగా ముందుకు సాగాలంటే క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యలో రాణించాలనుకునే విద్యార్థులు క్రీడల్లో పాల్గొనట్లయితే ఇంకా బాగా రాణించగలరన్నారు. జీవితంలో ఎదగడానికి చదువే కాకుండా ఆటపాటలను కూడా భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రతీ మనిషిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని ప్రతిభకు కృషి తోడైతే సాధించలేనిది ఏది లేదని అన్నారు.అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకొనేందుకు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు.భారత బీచ్ వాలీబాల్ టీమ్ కెప్టెన్ ఎం.పి.హెచ్. ఆర్. కృష్ణం రాజు మాట్లాడుతూ జెఎన్టియుకె యూనివర్శిటీకి ఒక మంచి గుర్తింపు ఉందని, క్రీడలలో పాల్గొనే విద్యార్థులకు క్రెడిట్ పాయింట్స్ ఇస్తున్న యూనివర్శిటీ జెఎన్టియుకె ఒక్కటేనన్నాడు. క్రీడల్లో పాల్గొనే వారికి క్రెడిట్ పాయింట్స్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని, ఈ విధానాన్ని మిగిలిన అన్ని యూనివర్శిటీలు అవలంభించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. క్రీడాకారుల విజయం ఓటమితోనే ప్రారంభమవుతుందని, క్రీడల ద్వారా క్రీడాస్ఫూర్తి అలవడటం, మనస్తత్వం మారడంతో పాటు మేనేజ్మెంట్ స్కిల్స్ పెంపొందుతాయన్నారు.క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచినవారు స్పోర్ట్స్ కోటాలో 3 శాతం రిజర్వేషన్ తో ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం సులభం అవుతుందని అన్నారు.ఉపకులపతి ప్రొ. సీఎస్ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఒక వ్యక్తి యొక్క నడవడికను మెరుగుపర్చేందుకు,ప్రతిభను అన్వేషించేందుకు క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. క్రీడల్లో ఓటమి చెందినా నిజమైన విజేతలు పోటీల్లో పాల్గొన్నవారేనన్నారు.మానసిక, శారీరక ధృడత్వాన్ని పెంపొందించేందుకు, ఆరోగ్యకరంగా ఉండేందుకు క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల ద్వారా పట్టుదల,కార్యసిద్ధి మెరుగుపడి ఒత్తిడిని తగ్గించవచ్చునన్నారు. ముందుగా యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా. జి. శ్యామ్ కుమార్ 2024-2025 విద్యాసంవత్సరంలో క్రీడలను సంబంధించిన వార్షిక నివేదికను సభాముఖంగా తెలియజేశారు.అనంతరం జెఎన్ టియు యూనివర్శిటీ తరపున జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు, విజేతలకు, వివిధ క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, సిబ్బందికి అతిథులు సర్టిఫికెట్లను, మెమెంటోలు,బహుమతులను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.క్రీడా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా. జి. శ్యామ్ కుమార్ ,వ్యాయమ అధ్యాపకులకు,సిబ్బందికీ యుసిఇ కె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్రావు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు,మాజీ ఉపకులపతులు,సీనియర్ ప్రొఫెసర్లు,బోధన,బోధనేతర సిబ్బంది క్రీడాకారులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్ఓ హక్కులను పరిరక్షించాలి






- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద శాంతియుత నిరసన
- రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 17:**గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ మందిరాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సిహెచ్ఓ)ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మండలంలోని పెదపళ్ల, చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద గురువారం సిహెచ్ఓలు శాంతియుత నిరసనను తెలియ జేశారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఉన్నత విద్యను అభ్యసించి చాలీ చాలని వేతనాలతో జీవనం గడుపుతూ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సిహెచ్ఓలు అనుభవిస్తున్న కడుపు కోతను, మానసిక వేదనను గుర్తించి తమ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర యూనియన్ ఆదేశాల మేరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద తమ నిరసనలను తెలుపుతూ ఆందోళన చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 10031మంది, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 432 మంది ఆయుష్మాన్ భారత్ మందిరాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం సిహెచ్ఓలను సత్వరమే రెగ్యులర్ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలన్నారు. పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 23 శాతం జీవన భృతి కల్పించాలని, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయ బద్ధమైన డిమాండ్లపై ప్రభుత్వం సత్వరం స్పందించకుంటే భవిష్యత్ లో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు కె.శ్రీకాంత్, డి.సాయికిషోర్ కు అందజేశారు.

## జ్యోతుల నవీన్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 17 :** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పుట్టినరోజు సందర్భంగా గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ముందుగా కేక్ కట్ చేసి భవిష్యత్తులో నవీన్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గర్భిణీలకు, రోగులకు పండ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో గాజింగం సత్తిబాబు, ఉంగరాల రాము ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు రాయవరపు శ్రీనివాసరావు,అల్లాడ అరుణకుమారి, పిట్టా అరుణ్,గునిపే భరత్, ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ వనజకుమారి, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

## నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ లో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**రావులపాలెం పెన్ పవర్ ఏప్రియల్ 17:**ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్ఫ్ ఒలింపియాడ్ లో విజేతలుగా నిలిచిన రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.ఇటీవల జరిగిన ఈ పరీక్షలలో గ్రాండ్ ప్రైజ్ గా ల్యాప్ టాప్ గెలుచుకున్న సజ్జా హర్షద్ ను,మొదటి బహుమతిగా టాబ్ ను అందుకున్న నంబు ,వి .వి సాయి రిత్విక్ ను ఎమ్మెల్యే దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జ్ నరేష్,రావులపాలెం ప్రిన్సిపాల్ జగదీష్, కొత్తపేట ప్రిన్సిపాల్ జి శివరాం, డీన్ కె ప్రసాద్, వై ఎస్ ఎన్ మూర్తి, ఏవో రాజు, (ఐ న్ టి స్ ఓ) ఇన్చార్జ్ ప్రభాకర్, ఇన్చార్జెస్ కుమారి,రాజేశ్వరి మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**పోలవరం,పెన్ పవర్,ఏప్రిల్:17:**ఏలూరు జిల్లా ప్రజా పరిషత్ ఏలూరు లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని,మా పోలవరం నియోజకవర్గం ఎస్టీ కాన్స్టెన్సీ కొంచెం వెనకబడిన నియోజకవర్గం కావున, జెడ్పి చైర్ పర్సన్ మా నియోజకవర్గ అభివృద్ధికి మీతరుపు ప్రత్యేకమైన నిధులు కేటాయించి పోలవరం నియోజకవర్గం అభివృద్ధిలో పాటుపడాలని కోరారు, అదేవిధంగా ఇది వేసవి కాలం కాబట్టి కొన్ని ప్రాంతాలలో త్రాగునీటి లేక ఇబ్బంది పడుతున్న వారికి మీ తరఫున వాటర్ ట్యాంక్ మరియు నీటి సౌకర్య కలెక్షన్స్ మంజూరయ్యేలాగా చేయాలని కోరారు.

## కొత్తపల్లి కార్యదర్శి చిన్నకుమార్ రెడ్డి మృతి



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 17 :** మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి చదల చిన్నకుమార్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందారు .సౌమ్యుడు , మండలంలోని అందరి అభిమానాన్ని చూరగొన్న చిన్నకుమార్ రెడ్డి మృతిపట్ల మండల ప్రజలు దిగ్భ్రాంతికి లోనయ్యారు.చిన్నకుమార్ రెడ్డికి భార్య కుమార్తె ఉన్నారు.భార్య రమణకుమారి మండలంలోని కృష్ణునిపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.చిన్నకుమార్ రెడ్డి మృతిపట్ల మండల అధికారులు,ఇతర సిబ్బంది, నాయకులు సంతాపం వ్యక్తంచేశారు.

# రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి. ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 17.** రాష్ట్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని గోపాలపురం శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ అంచనాల కమిటీ సంఘ సభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. చిత్తూరు జిల్లా తిరుమల తిరుపతిలో గురువారం దేవస్థానంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, టీటీడీ ఈవో శ్యామలరావు తదితర అధికారులు, సభ్యులు పాల్గొన్న సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎమ్మెల్యే వెంకటరాజుకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.

## విద్యుత్ కుఅంతరాయం- ఈ ఈ అప్పారావు

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 17.** మండలంలోని జగన్నాధపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించడం తదితర పను లు చేపట్టవలసిన కారణంగా ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫ నీలో నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఈ పీటర్ పరిధిలో ఉన్న వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఉదయం 4 గంటల నుండి 8 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 12:00 నుండి ఐదు గంటల వరకు త్రి ఫేస్ సప్లై ఇవ్వడం జరుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఈ ఈ కోరారు.

## అవకతవకలపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలి

- కొవ్వాడ గ్రామ సభ తీర్మానం



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 17 :** కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ కోటిపల్లి ఉమా సతీష్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ గ్రామసభ నిర్వహించి వినతి పత్రాలు తీసుకున్నారు. కొవ్వాడ గ్రామ ప్రజలు వార్డు సభ్యులు గత ఐదు సంవత్సరాల నుండి నేటి వరకు గ్రామపంచాయతీలో అవక తవకాలు జరిగాయని అనుమానం వ్యక్త పరుస్తూ వాటిపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని, గ్రామంలో వివిధ ఏరియాలలో సీసీ కెమెరాలు నిర్వహించాలని పందుల బెడద అధికంగా ఉండడం వల్ల వాటిని నివారించాలని గ్రామ సభ తీర్మానం కోరుతూ వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్ జనసేన రూరల్ మండలం అధ్యక్షులు రెడ్డిపల్లి కిషోర్ జనసేన సీనియర్ నాయకులు సానా శ్రీను ర్యాలీ సతీష్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మడి వీరబాబు టిడిపి గ్రామ అధ్యక్షులు దుల్ల సత్యనారాయణ ఎన్డీయే నాయకులు కార్యకర్తలు కొవ్వాడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాపూజీ కాన్వెంట్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రియల్ 17.** గోపాలపురం లో ఉన్న బాపూజీఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాగశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ గూడూరి వెంకటేశ్వరరావు మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించి తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అలాగే సత్ప్రవర్తంతో కూడిన విద్య ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అన్నారు. నాణ్యమైన విద్య, క్రమశిక్షణ తమ పాఠశాల కే సొంతమని అన్నారు. పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఎంతోమంది ఉన్నత చదువులు చదివి అభివృద్ధి పథంలో పయనిస్తున్నారన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూ నాణ్యమైన విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయురాలులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విచిత్ర వేషధారణలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీవిద్య, కనకదుర్గ, సునీత, రేవతి, అనూష, స్వప్న, చంద్రకళ, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ప్రీ స్కూలు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 17 :** జిల్లాలో అంగన్వాడీ ప్రీ స్కూల్లో ఉన్న చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో మొదటి తరగతిలో చేర్పించే కార్యక్రమం నూరు శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించే ప్రక్రియకు సంబంధించి గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఐసీడీఎస్, పాఠశాల విద్యాశాఖ, పంచాయితీ మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ ప్రీ స్కూల్లో ఉన్న సూమారు 5,424 మంది చిన్నారులకుగాను 1,765 మంది చిన్నారులను మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగిందన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి అంగన్వాడీ ప్రీ స్కూల్ ప్రతి చిన్నారిని తప్పనిసరిగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. అదేవిధంగా 0-6 సంవత్సరాల చిన్నారుల ఆధార్ నమోదు ప్రక్రియకు సంబంధించి ఆధార్ క్యాంపు జరుగుతున్నాయని ఈ నమోదు ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్, ఐసీడీఎస్ పీడీ కె.విజయ కుమారి, డీపీవో వి.రవికుమార్, ఎడీసీ కేటీ. సుధాకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి జేడీ జి.శ్రీనివాసరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ప్రీ స్కూలు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 17 :** జిల్లాలో అంగన్వాడీ ప్రీ స్కూల్లో ఉన్న చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో మొదటి తరగతిలో చేర్పించే కార్యక్రమం నూరు శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించే ప్రక్రియకు సంబంధించి గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఐసీడీఎస్, పాఠశాల విద్యాశాఖ, పంచాయితీ మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ ప్రీ స్కూల్లో ఉన్న సూమారు 5,424 మంది చిన్నారులకుగాను 1,765 మంది చిన్నారులను మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగిందన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి అంగన్వాడీ ప్రీ స్కూల్ ప్రతి చిన్నారిని తప్పనిసరిగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. అదేవిధంగా 0-6 సంవత్సరాల చిన్నారుల ఆధార్ నమోదు ప్రక్రియకు సంబంధించి ఆధార్ క్యాంపు జరుగుతున్నాయని ఈ నమోదు ప్రక్రియ వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్, ఐసీడీఎస్ పీడీ కె.విజయ కుమారి, డీపీవో వి.రవికుమార్, ఎడీసీ కేటీ. సుధాకర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఇన్చార్జి జేడీ జి.శ్రీనివాసరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి- సిపిఎం డిమాండ్



**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 17,** ఏడుగురాళ్లపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ చింతూరు మండలంలో ఉన్నటువంటి గ్రామాలు ఉపాధి హామీ కూలీలకు ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి మజ్జిగ టెంటు వాటర్ మెడికల్ కిట్టు సౌకర్యాలు కల్పించాలిఅని, రోజురోజుకీ ఎండ తీరత పెరుగుతున్న సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు 10 నెలల నుండి పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి. చెల్లించలేని పక్షంలో ఉపాధి హామీ కూలీలని అందరిని కూడా ఐక్యం చేసి ఆందోళన చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిసం సురేష్, పొడియం లక్ష్మణ్, మల్లం సుబ్బమ్మ, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చింత రాంబాబు, సవలం కన్నయ్య, నాయకులు మడివి రాజేష్, సవలం దేశయ్య, నాగమణి, సత్తిబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతుల నవీన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన గునిపే భరత్

- నియోజవర్గ నవ వధువు కుటుంబాల్లో ఆనందం నింపిన గొప్ప వ్యక్తి జ్యోతుల నవీన్
- రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 17 :** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ పుట్టినరోజు వేడుకలు టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ ఆధ్వర్యంలో బుధవారం గోకవరంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి అభిమానుల మధ్య కేకును కట్ చేసి స్వీట్లు పంచ్నున్నారు . ఈ సందర్భంగా గునిపే భరత్ మాట్లాడుతూ నియోజవర్గ ప్రజలలో స్థిరస్థాయిగా నిలిచిపోయేటట్టు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి మా అభిమాన నాయకుడు, ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తనయుడు యంగ్ డైనమిక్ లీడర్ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. నియోజవర్గ పేదింటి నవ వధువుకు 20 వేల రూపాయలు పెళ్ళికానుక ఇవ్వడం ద్వారా ప్రజలలో చెరగని ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. రాజకీయాలలో ,సేవా కార్యక్రమాలలో తండ్రికి తగ్గ తనయుడుగా ఉమ్మడి గోదావరి జిల్లాలో చెరగని ముద్ర వేశారన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పాదయాత్ర నిర్వహించి పార్టీలో మనోధైర్యం నింపారని భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి, జ్యోతుల నెహ్రూ అభిమానులు మచ్చా మోహన్ గునిపే భీమరాజు జక్కల చిన్ని ,మోటపర్తి ఆనంద్ తాడి ఆమోస్, ఆకాశపు కిరణ్, మోర్త డానియల్, చీకట్ల శ్రీను కొల్లాపు చంటి కొల్లాపు సురేష్ దంతె ఏసు, కందికట్ల కమల్ కుమార్ ఇజ్జిన బుజ్జి, నల్లి బుజ్జి ,లక్ష్మణ్ ,నరిశెట్టి రామకృష్ణ తదితరులు ఉన్నారు

## ప్రకృతి వ్యవసాయం శ్రేయస్కరం. సర్పంచ్ మణెమ్మ



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 17.** పూర్వీకుల నుండి నేటి వరకు సాంప్రదాయ బద్ధంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయం అన్ని రకాల శ్రేయస్కరమని వాదాలకుంట సర్పంచ్ జొన్నకూటి మణెమ్మ అన్నారు. పంచాయతీ పరిధిలో వాదాలకుంట, వెదుళ్ళ కుంట గ్రామాలకు చెందిన ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు గురువారం సర్పంచ్ చేతులు మీదుగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ నవధాన్యాల సాగు ఎంతో మంచిది అన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించడంతోపాటు వాటిని వినియోగించుకున్న ప్రజలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సేంద్రియ ఎరువులతో పంటలను సాగు చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి అన్నారు. భూమి సారం నశించకుండా కాపాడుకోవచ్చు అన్నారు. అలాగే మిత్ర పురుగులు ను రక్షించవచ్చు అన్నారు. రసాయనక ఎరువులతో పండించిన పంటలను తీసుకోవడం వల్ల అనారోగ్యం బారిన పడతామన్నారు. సేంద్రియ ఎరువులు ద్వారా పండించిన పంటలను తిని మన పూర్వీకులు ఎంతో ఆరోగ్యంగా దృఢంగా ఉండి ఎక్కువ కాలం జీవించేవారు అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే నవధాన్యాలను రోజువారి ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న రైతులు జొన్నలగడ్డ రాంబాబు, యంత్ర ప్రగడ కొండలరావు, కాకినాటి మార్కులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతు గెడ జోగేంద్ర ప్రసాద్, సిబ్బంది రాజ్యలక్ష్మి, అరుణ, శేషగిరి, అంగన్వాడి సిబ్బంది మేరీ సుశీల, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది -మంగారావు



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 17.** దానాలు అంతకంటే అన్నదానం ఎంతో గొప్పదని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమని మండలంలోని వెదుళ్ళకుంట గ్రామానికి చెందిన సామాజికవేత్త యంత్ర ప్రగడ మంగారావు అన్నారు. దేవరపల్లి మండలం యాదవోలు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదానంలో పాల్గొనిదగ్గరుండి ఆహార పదార్థాలు వడ్డించారు. కాశీ వెళ్లిన అన్నదానం దొరకదని వచ్చిన ప్రతి ఒక్కరు తృప్తిగా తిని వెళ్లాలని కోరారు. ఈ అదృష్టం తనకు కల్పించినందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు కరుటూరి రవి, సాధనాల సుధాకర్, కరుటూరి అమిత్ చందు, సాధనాల వెంకటేశ్వరరావు, కరటూరి రామకృష్ణ, సాధనాల రాజేష్, గంటా బాలకృష్ణ, తాతారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సారాబట్టీలపై ముమ్మరంగా ఎక్సైజ్ దాడులు...



**అడ్డతీగల, పెన్ పవర్ ,ఏప్రిల్ 17:** రంపచోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది, ఏ ఈ ఎస్ టి ఎఫ్ రంపచోటవరం సిబ్బంది తో కలిసి అడ్డతీగల మండలం కిమ్మురు గ్రామ పరిధిలో గల ప్రాజెక్టు సమీపంలో సారా బట్టీలపై ఆకస్మిక దాడులు నిర్వహించి 1600 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, 30 లీటర్ల నాటు సారాయి ను అలాగే దేవీపట్నం మండలం లో దేవారం గ్రామం లో దాడులు చేసి, ఇద్దరు వ్యక్తుల నుండి 20 లీటర్ల నాటు సారాయి నీ స్వాధీనం చేసుకున్నారు, మరియు నలుగురు ముద్దాయిల పై కేసులు నమోదుచేయడం జరిగిందని, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపినారు. ఎవరైనా నాటు సారాయి తయారుచేసిన, అమ్మిన సంబంధిత నేరములకు పాల్పడిన యెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తామని ఒకవేళ మరల పట్టుబడిన యెడల సంబంధిత తాసిల్దార్ ఎదుట హాజరు పరిచి ఒక లక్ష రూపాయలు వరకు జరిమానాను విధించడం జరుగుతుందని, అయినను మారని ఎడల పిడి యాక్ట్ ను ఉపయోగించి ఒక సంవత్సరం వరకు రిమాండ్ ఉండే విధంగా చేస్తామని హెచ్చరించారు. ఎవరి వద్దనైనా నాటు సారాయి సంబంధిత సమాచారం ఉన్న యెడల, రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరని సమాచారం ఇచ్చిన వారి వివరములు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపినారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ , టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఇంద్రజిత్ , సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నాయుడు, సత్య నారాయణ మూర్తి మరియు కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు అని ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపినారు.

## కాలేజీలో విద్యనభ్యసించడం ప్రతీ ఒక్కరి జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకం

- కలెక్టర్ షాన్ మోహన్
- జేఎన్టీయూలో ఘనంగా యుసిఇకి వార్షికోత్సవ వేడుకలు






**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 17 :**జెఎన్టియులో ప్రాంగణంలో గురువారం సాయంత్రం అలూమ్ని అడిటోరియం నందు యుసిఇకి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, విచ్చేయగా ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్ కె. ప్రసాద్ , రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఓఎస్ ప్రొ.డి. కోటేశ్వరరావులు వేదికనలంకరించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎస్.మోహన్రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొ. ఎం. స్వరూపారాణి, ప్రొ. జీవిఎస్ఆర్. దీక్షితులు కో-ఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, మాట్లాడుతూ కాలేజీలో విద్యనభ్యసించడం ప్రతీ ఒక్కరి జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకమన్నారు. ఒక నుంచి కళాశాలలో చదివినపుడు ఉత్తమ ప్రతిభ కనబర్చి ఆ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉన్నతమైన ఆలోచనలు జీవితాన్ని మారుస్తాయని, ఆలోచనల్లో ధైర్యం నింపి ముందడుగు వేస్తే దేనినైనా సులభంగా సాధించవచ్చునన్నారు. మంచి నడవడికతో విద్యార్థులు చిన్న తనం నుండే విద్యపై మక్కువ చూపించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులను, అకడమిక్ అవార్డులు, ఎండోమెంట్ అవార్డులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ కె. ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక జీవితంలోని సామాజిక, సాంకేతిక మార్పులను అధిగమించినపుడే విద్యార్థులు సునాయాసంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునన్నారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించి మంచి నడవడిక అలవర్చుకునేలా తీర్చిదిద్దాలన్నారు. వార్షిక దినోత్సవం అనేది కళాశాల యొక్క ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుందని, ఈ రోజున కళాశాలలో జరిగిన విజయ క్షణాలను ఆనందంతో నిర్వహించుకుంటామన్నారు. విద్యను కేవలం మార్కులతోనే సరిపెట్టకూడదని, విద్య ద్వారా మన నడ వడికను, నైతిక విలువలను పెంపొందించుకోవాలన్నారు. ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించి కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు.ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్రావు కళాశాల వార్షిక నివేదికను, కోర్సుల వివరాలు, విద్యార్థులకు అందించే స్కాలర్షిప్స్ తదితర వివరాలను తెలియజేశారు.తదుపరి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అతిథులు సర్టిఫికెట్లను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆహుతులను అలరింపజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, విభాగాధిపతులు, మాజీ ఉపకులపతులు, సీనియర్ ప్రొఫెసర్లు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టీనేజ్ ప్రెగ్నెన్సీలు బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం



**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 17 :** ఏజెన్సీ లో టీనేజీ ప్రెగ్నెన్సీలు, బాల్యవివాహాలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం గంగవరం మండలం కొత్తడ గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో కిషోరి వికాసం ప్రోగ్రాం ద్వారా బాలికలు బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు నిర్మూలించే విధంగా ఎక్కడికక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు కొరకు బాలికలతో ప్రాజెక్ట్ అధికారి సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాలలోని గ్రామాలలో బాలికలు 21 సంవత్సరం నిండకుండా ఎవరైనా పెళ్లిళ్లు చేసుకున్న ఎడల ఆరోగ్యపరంగా చాలా ఇబ్బంది పడతారని అదేవిధంగా మంచి చదువులు చదువుకొని ఉద్యోగాలు సంపాదించిన తర్వాతే మీ మీ తల్లిదండ్రులకు మీకు నచ్చిన అబ్బాయిలతో పెళ్లిళ్లు చేసుకోవాలని ఆయన అన్నారు. ఎక్కడైనా 18 సంవత్సరాల నిండకుండా ఏ అమ్మాయి కైనా పెళ్లిళ్లు చేసిన యెడల వెంటనే ఐసిడిఎస్ అధికారులకు గాని, పోలీస్ స్టేషన్లో గాని తెలియపరిచిన వెంటనే తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా ఎవరైనా పెళ్లిళ్లు చేసిన ప్రోత్సహించిన, పెండ్లిలో పాల్గొన్న వారిపై చట్టరీత్య నేరమవుతుందని ఆయన అన్నారు. ఈ వేసవి కాలంలో సెలవులకు ఇండ్లకు వెళ్లిన వెంటనే జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన పుస్తకాలు చదువుకుంటే మంచి తెలివితేటలు పెరుగుతాయని ఆయన అన్నారు. అనంతరం ఐసిడిఎస్ సి డి పి ఓ లక్ష్మి సెక్స్ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భారతి మహిళ సంరక్షణ కార్యదర్శి వెంకటలక్ష్మి, భద్రమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపి కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది: రాష్ట్ర మంత్రి నిమ్మల

### మృతురాలి కుటుంబానికి ప్రమాద బీమా రూ. 5 లక్షల అందజేసిన మంత్రి నిమ్మల



**పెనుమంట్ర (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ -17 :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి నాయకుడు, కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి గ్రామానికి చెందిన మృతురాలు తలుపూరి విజయలక్ష్మి కుటుంబానికి టిడిపి సభ్యత్వ బీమా పథకం కింద రూ 5 లక్షల రూపాయల చెక్కును మంత్రి రామానాయుడు అందజేశారు. సుమారు మూడు నెలల క్రితం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె లారీ కిందపడి మృతి చెందింది. ఆమె వంద రూపాయల టిడిపి సభ్యత్వం కలిగి ఉండడంతో ప్రమాద బీమా కింద తెలుగుదేశం పార్టీ ద్వారా బీమా సొమ్ము అందజేసి ఆర్థిక భరోసా కల్పించడమే కాక పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని గర్వంగా చెప్పడానికి సంతోషిస్తున్నాను అన్నారు. మృతురాలి కుటుంబానికి చెక్కును అందించిన మంత్రి రామానాయుడు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం గా వంద రూపాయలు చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఐదు లక్షల బీమా సొమ్ము ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. దేశంలోనే పార్టీ సభ్యత్వం ద్వారా భీమా వర్తించడం ప్రథమమన్నారు. యువనేత, మంత్రి నారా లోకేష్ ఆలోచనతో, కృషితో కార్యకర్తలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

- ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 17:**గర్భవతులు బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కే సింహాచలం సూచించారు. గురువారం మండలంలోని కొత్తాడ లోగల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, పోషణ్ పక్వాడ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లలతో జరిగే ఆక్టివిటీస్ పై అరాదీశారు అలాగే గర్భవతులకు గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందుతుంది లేనిది అడిగి తెలుసుకున్నారు. బాల సంజీవని కిట్టు బాలామృతం తల్లులకు పంపిణీ చేశారు. పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సిద్ధం చేసిన మెటీరియల్ పరిశీలించి అంగన్వాడీ కార్యకర్త శిరీషను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సిడిపిఓ లక్ష్మి ఎంఈఓ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్యవతి ,అంగన్వాడి కార్యకర్తలు శిరీష, జ్యోతి, సీతారామలక్ష్మి ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లపాలెంలో ఘనంగా ధనమ్మ తల్లి తీర్థ మహోత్సవం





**భారీగా తరలివచ్చిన భక్తులు**

**గరగ ముత్యాలతో సందడి**

**కాజులూరు,పెన్ పవర్,ఏప్రిల్ 17:** మండల పరిధిలోని గొల్లపాలెం, కొంగోడు గ్రామాల సరిహద్దులో వెలసిన శ్రీ ధనమహాలక్ష్మి (ధనమ్మ) అమ్మవారికి గురువారం తీర్థ మహోత్సవాలు ఘనంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గరగ నృత్యాలతో జాతర మహోత్సవాలను భక్తులు గురువారం వేకువజాము నుంచి ఆలయాల వద్ద తీర్థ మహోత్సవాలు నిర్వహించారు. కాకినాడ రామ చంద్రపురం కోటిపల్లి యానం తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తీర్థ మహోత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.గొల్లపాలెం, కొంగోడు, గ్రామాల సరిహద్దుల్లో అమ్మవారికి రెండు ఆలయాలు నెలకొల్పబడ్డాయి. ఈ రెండు గ్రామాల ప్రజలు ధనమ్మ తల్లిని రామదేవతగా కులుస్తూ పూజలు చేస్తూ ఉంటారు. గురువారం ఉదయం నుంచి భక్తుల తాకిడి ప్రారంభమై క్రమేపి ఆలయం వద్ద సాయంత్రం 6 గంటల సమయంలో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ఒకవైపు తీవ్ర ఎండలు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా భక్తులు దూరప్రాంతాల నుంచి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే గొల్లపాలెం సమీపంలోని ఆర్యవటం బంధనపూడి ,మతుకుమిల్లి, సలపాక దేగల పేట,తణుకు వాడ, గొర్రెపూడి, పాతర్లగడ్డ, తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తీర్థ మహోత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులకు గొల్లపాలెం తిరుమల కళ్యాణ మండపం వద్ద దేగల నాగేంద్ర ఆధ్వర్యంలో భక్తులకు,మజ్జిగతాగునీరు సరఫరా చేశారు.పోలీసు వాహనాల పార్కింగ్ కు సాక్షి రెడ్డి ప్రాంగణాన్ని పోలీసులు వినియోగించారు.భారీ పోలీసు బందోబస్తు నడుమ ధనమ్మ తల్లి తీర్థ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టీఎస్ చైతన్య కృష్ణ ,గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్ స్టేషన్ సిబ్బంది, కరప ఎస్సై తోట సునీత, స్టేషన్ సిబ్బంది, కోరంగి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ లను గ్రామస్థాయి ఉద్యోగులుగా గుర్తించాలి.




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 17:**ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లను గ్రామస్థాయి ఉద్యోగులుగా గుర్తించాలంటూ ఎంపీడీవో ఏ.రాజుకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 19 ఏళ్లుగా గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమను గ్రామపంచాయతీ సిబ్బందిగా క్రమబద్ధీకరించాలన్నారు. మండలం యూనిట్ గా తీసుకుని అంతర్గత బదిలీలు చేపట్టడం ద్వారా స్థానిక ఒత్తిడి లను అధిగమించి మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు వీలు కల్పించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎఫ్ టి ఈ ఇచ్చి పూర్తిస్థాయి హెచ్ఆర్ పాలసీ, హెల్త్ కార్డు, ప్రమాద బీమా, గ్రాడ్యుటి వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వడంతో పాటు, 10 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు. 2016-19 సంవత్సరాల మధ్య కాలంలో ఎన్ఆర్ఈజీఎస్ లో పనిచేస్తున్న అన్ని కేటగిరీల ఉద్యోగులకు జీతాలు పెరిగాయని, ఫీల్ అసిస్టెంట్లకు మాత్రం పెరగలేదని వారు వాపోయారు. మాకు కూడా అదే స్థాయిలో జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా అర్హతల ఆధారంగా కంప్యూటర్ ఆపరేటర్లుగా, టెక్నికల్ అసిస్టెంట్గా పదోన్నతి కల్పించాలని వారు కోరారు. పై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవోకు అందజేశామని ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధి ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మలేరియా మందు స్ప్రేయింగ్ ను పరిశీలించిన ఎంపీడీవో





**వై రామవరం,పెన్ పవర్, ఏప్రిల్ 17 :** మండలంలో పైడి పుట్ట,పసరు గిన్నె గ్రామాలలో మలేరియా మందు స్ప్రేయింగ్ ను ఎంపీడీవో బాపన్న దొర, ఈవో( పి ఆర్ అండ్ ఆర్ డి ) శివకుమార్ గురువారం పరిశీలించారు.

ప్రజలు మలేరియా జ్వరం బారిన పడకుండా ముందస్తు చర్యలలో భాగంగా మలేరియా మందు స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందని ఎంపీడీవో, ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి తెలిపారు. ప్రతి ఇంట్లో దోమల లార్వాలు ప్రబలకుండా ఉండేందుకు మలేరియా మందు స్ప్రేయింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామస్తులందరూ స్ప్రేయింగ్ చేసే సమయంలో విధిగా దగ్గర ఉండి స్ప్రేయింగ్ చేయించుకోవాలని అన్నారు.

# ఘనంగా జ్యోతుల నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు





**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 17:**మండల కేంద్రమైన కిర్లంపూడిలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఎం పి పి తోట రవి తోట, తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడి కాశీబాబు జగపతినగరం గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, డిసి వైస్ చైర్మన్ నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్,పాటంశెటి మురళీకృష్ణ, కుంచే తాతాజీ, కంచుమర్తి రాఘవ,నీటి సంఘం అధ్యక్షుడు తూము శ్రీరామమూర్తి,పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొని కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ముందుగా ఆసుపత్రిలో కేక్ కట్ చేసి అందరికీ నోరు తీపి చేసారు. అనంతరం మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ జ్యోతుల నవీన్ కుమార్ తండ్రికి తగ్గ తనయుడుగా, నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలే కాకుండా, పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజా మన్ననలు పొందుతున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో,నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కొలు గ్రామ సర్పంచ్ జ్యోతుల రాంబాబు, గౌతు చిన్న, ఆడారి నానాజీ, గండే కాశీ,గొడే బాల, కిర్లంపూడి ఉన్నత పాఠశాల చైర్మన్ ఆళ్ల బాబులు,బొదిరెడ్ల సుబ్బారావు, గంగిరెడ్ల దొరబాబు, మంచికంటి శ్రీను, డాక్టర్ సత్యానందం,మద్దాల మణికంఠ స్వామి, బూరయ్య, సంతోష్ ,ఎడ్ల కృష్ణ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. .

## ఓఎన్జీసీ సంస్థ స్థానిక ప్రాంతాల అభివృద్ధికి కృషిచేయాలి

- రైతులకు పూర్తిగా న్యాయం చెయ్యాలి..
- పర్యావరణ ప్రజాభిసేకరణ సదస్సులో ఓఎన్జీసీ సంస్థను డిమాండ్ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు..



**ఆలమూరు, పెన్ పవర్,ఏప్రిల్ 17:**ఓఎన్జీసీ సంస్థ ద్వారా స్థానిక ప్రాంతాల అభివృద్ధిని చేసుకోవడం మా హక్కు అని,అభివృద్ధిని చేసి తీరాలని మండలంలోని కొత్తూరు సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8110 కోట్ల రూపాయల ప్రాజెక్టుకు సంబంధించి ఓఎన్జీసీ సంస్థ కార్యకలాపాలు నిర్వహించడానికి చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో అభిప్రాయాలను సేకరించి వాటిని పరిశీలించాలన్నారు.సంస్థ కార్యకలాపాల విలువను బట్టి స్థానిక ప్రాంతాల అభివృద్ధికి ఇవ్వాల్సిన వాటా హక్కును ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధి కోసం కోరిన మేరకు నిధులను మంజూరు చేయాలని కోరారు.సంస్థ కార్యకలాపాలు ప్రారంభించడానికి రైతుల నుండి భూములు లీజుకు తీసుకుంటున్నారని పని పూర్తయ్యాక రైతులను సంస్థ పట్టించుకోవడం లేదన్నారు.మరలా ఆ భూములు రైతులకు ఉపయోగకరంగా ఉండటం లేదని దాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు పూర్తి న్యాయం చేయాలని ఓఎన్జీసీ అధికారులను కోరారు.గ్రామాల్లో రోడ్ల,వంతెనల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు 84.96 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ఓఎన్జీసీ అధికారులకు ఎమ్మెల్యే సత్యానందరావు వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పలువురు మండల కూటమి నాయకులు,కార్యకర్తలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రికార్డులు సక్రమంగా ఉండాలి

గంగవరం ఎస్ఐ వెంకటేష్



**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 17:**వాహనాలకు సంబంధించిన రికార్డులు తప్పనిసరిగా ఉండాలని గంగవరం ఎస్సై వెంకటేష్ సూచించారు. గురువారం సాయంత్రం ఆయన గంగవరంలో వాహనాలు తనిఖీ చేపట్టారు జాతీయ రహదారి 216 ఈ పై ప్రయాణిస్తున్న వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు పెనాల్టీలు విధించారు. ఆటోలో పరిమితికి నుంచి ప్రయాణికులను ఎక్కించవద్దని సూచించారు. అలాగే సరుకు రవాణా చేసే వాహనాల్లో ప్రయాణికులు ఎక్కించవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ రాంబాబు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్సీ శ్రీనివాసుని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి వనిత



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 17.** రాష్ట్ర మాజీ హెూం మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి తానేటి వనిత గురువారం ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాసుని మర్యాదపూర్వకంగా కలిశారు. గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి, జడ్పిటిసి సభ్యురాలు కే లలిత లతో పాటు మంత్రి శ్రీనివాస్ గ్రామమైన నవుడూరు వెళ్లారు. అక్కడ పార్టీ పరిస్థితులపై కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిని ఒకరు ఆత్మయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాలపురం మండలి చెందిన కూసం మోహన్ రెడ్డి, సాలి వేణు, కాకులపాటి శ్రీను, అనిల్ తదితరులు ఉన్నారు.

# ఐ పంగిడి లో బాణా సంచా గోదాములో అగ్నిప్రమాదం





**గోపాలపురం/కొవ్వూరు, పెన్ పవర్, ఏప్రిల్ 17.** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం లోని ఐపంగిడి గ్రామ శివారులో గురువారం అగ్ని ప్రమాదం సంభవించింది. బాణాసంచా ఉన్న గోదాములో మంటలు చెలరేగి అంతా వ్యాపించాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయింది. వేసవిలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మంటలు సంభవించు ఉండవచ్చని అగ్రిమాపక కేంద్ర అధికారి వేణు తెలిపారు. మంటలు శాలరేగిన సమయంలో గోదాములు ఎవరూ లేరని, ఆస్తి నష్టం సుమారు 70 వేల రూపాయలు ఉండవచ్చు అన్నారు. ఇది ఎలా ఉంటే అగ్ని ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ ప్రశాంతి, కొవ్వూరు రెవిన్యూ సబ్ డివిజనల్ అధికారి రాణి సుస్మిత అధికారులతో కలిసి వెళ్లి పరిస్థితులను సమీక్షించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

# ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ ,బజాజ్ ఎలాక్ట్రానిక్స్

4 లక్షల రూపాయల నవజాతి శిశువుల వైద్య పరికరాలు



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, ఏప్రిల్ 17 :**కే.జీ.హెచ్ పిల్లల వైద్య విభాగం కు ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ , బజాజ్ ఎలాక్ట్రానిక్స్ కలిసి సుమారు నాలుగు లక్షల రూపాయల విలువ కలిగిన నవజాతి శిశువుల వైద్య పరికరాలు కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ డా. శివానంద్ ద్వారా అందజేసారు.ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్, తరపున, ఆంధ్రమెడికల్ కాలేజి పూర్వ విద్యార్థి ప్రముఖ నియోనాటలిజిస్ట్ సతీష్ , మాట్లాడు తూ ఈ పరికరాలు నవజాత శిశువులకు ము ఖ్యంగా వెంటిలేటర్ అవసరమైన శిశువులకు ఎంతో సహాయకారిగా ఉంటాయన్నారు.ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ కార్య దర్శి నటాష కే.జీ.హెచ్ పిల్లల విభాగం మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ పరికారాలు అందజేయడం జరిగిందన్నారు కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ శివానంద్ మాట్లా డుతూ, ఇప్పటి వరకు ఏడాది లో ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ వారు మన పిల్లల వార్డు విభాగానికి తొమ్మిది లక్షల రూపా యల పరికారాలు అంద జేసారని,ఈపరికరాలు ఎంతో విలువైనవి, అ మూల్యమైనవనీ, వీటితో ఎన్నో శిశుమరణా లు నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భం గా ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ కు ముఖ్యంగా నటాషా కి, డా సత్యవాణి కి ,బజాజ్ ఎలాక్ట్రా నిక్స్ వారికి, డా:సతీష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ హెచ్ ఓ డీ డా బీ ఎస్ చక్రవర్తి , ప్రొఫెసర్ డా: రత్నకుమారి, అసో సియట్ ప్రొఫెసర్ డాసత్యకుమారి పాల్గొన్నారు.

# తోటి ఉద్యోగి కుటుంబానికి అండగా నిలిచిన మిలినీయం బ్యాచ్

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం ఏప్రిల్ 17 :**కానిస్టేబులు కుటుంబానికి సహెూద్యోగులు ఆర్థికంగా అండగా నిలిచి, ఇతర బ్యాచ్ పోలీ సులకు ఆదర్శంగా నిలిచారని జిల్లా ఎస్పీ వకు ల్ జిందల్, ఏప్రిల్ 17న అన్నారు.ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - పోలీసుశాఖలో పని చేస్తూ ఇటీవల అనారోగ్య కారణాలతో సిహెచ్.గోపాలరావు అనే ఆర్మ్ డ్ రిజర్వు కానిస్టేబులు మరణించారన్నారు. ఈ కానిస్టేబులు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని భావించిన 2000సం. కు చెందిన ఎపిఎస్పీ మరియు ప్రస్తుతం ఎఆర్ కన్వర్షన్ గా బదిలీపై వచ్చి, ఎఆర్ లో విధులు నిర్వహిస్తున్న మిలీనియం బ్యాచ్ పోలీసు కానిస్టేబుళ్ళు స్వ చ్ఛందంగా రూ.3.60 లక్షలను ప్రోగు చేసారన్నా రు. అర్ధంతరంగా తమ కుటుంబ యజమానిని కోల్పోయి, ఆర్థికంగా నష్టపోయిన సమయంలో వారికి ప్రభుత్వం నుండి బెనిఫిట్స్ అందేంత వరకు వారి కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొనేం దుకు ఈ మొత్తం ఎంతగానో ఉపయోగ పడు తుందన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగ డంతోపాటు,వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందన్నారు. చక్కని ఆలోచనతో నగదు ప్రోగు చేసేందుకు స్వచ్ఛం దంగా ముందుకు వచ్చిన 2000 మిలీనియం బ్యాచ్ ఎఆర్, ఎపిఎస్పీ పోలీసు కానిస్టేబుళ్ళ ను జిల్లా ఎస్పీ అభినందించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం సకాలంలో కల్పించే విధంగా చర్యలు చేపడతామని, వెంటనే దరఖాస్తు చేయాలని, ఇతర ధృవీకరణ పత్రాలను జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. 2000సం.లో ఎపిఎస్పీ కానిస్టేబుళ్ళుగా ఎంపికై ఎపిఎస్పీలో పనిచేస్తున్న కానిస్టేబుళ్ళు రూ.2.50లక్షలు ప్రోగు చేయగా, ఆర్మ్డ్ రిజర్వుకు కన్వర్షనుగా వచ్చిన పోలీసు కానిస్టేబుళ్ళు రూ. 1.10 లక్షల ను ప్రోగు చేసారన్నారు. ప్రోగు చేసిన రూ.3.60 లక్షల నగదును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చే తుల మీదుగా మరణించిన కానిస్టేబులు సి. హెచ్.గోపాలరావు సతీమణి సి.హెచ్.శార దకు జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగే శ్వరరావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాస రావు, మిలినీ యం బ్యాచ్ పోలీసు కానిస్టేబుళ్ళు ఎన్. వెంకటే శ్వరరావు, ఉమా మహేశ్వరరావు ,టీ.పైడితల్లి, కృష్ణ మోహన్, శేషగిరి, రమేష్, మోహన్, రమే ష్, హరి శంకర్, చిట్టిబాబు, సీతారాం, చక్రధర్, ప్రసాద్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొ



# ప్రభుత్వ ఉద్యోగుల సమయపాలనంతా రైలుబండి దయ...!

- విశాఖ, విజయనగరం నుండి ప్రతీ రోజు రైలులో పార్వతీపురానికి ప్రభుత్వ ఉద్యోగుల రాకపోకలు
- రైలు ఏ టైమ్ కి వస్తే అదే కార్యాలయ టైమ్
- ప్రభుత్వ ఉద్యోగుల్లో సమయపాలన సున్నా...!
- కొంతమంది ఉద్యోగులు నచ్చిన టైంలో రావడం ... వెళ్లటం..
- కురుపాం, గుమ్మలక్ష్మీపురం ఉద్యోగుల సైతం రైలు ప్రయాణం
- జిల్లాలో అదుపు తప్పిన అడ్మినిస్ట్రేషన్...!
- ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్, ఏప్రిల్ - 17.** పార్వతీపురం మన్యం జిల్లాలో పనిచేస్తున్న అధిక శాతం ఉద్యోగుల సమయపాలనంత రైలు బండి దయ మీదే ఆధారపడి ఉందని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ బి సి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, ఓబీసీ నియోజకవర్గ చైర్మన్ సిరిసిపెల్లి సాయి శ్రీనివాస్, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు గురువారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు పార్వతీపురం పట్టణంలోని బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మండల కార్యాలయాలు, వార్డు, గ్రామ సచివాలయాల్లో ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు సముదాయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. తమ పరిశీలనలో రెండు మూడు కార్యాలయాల్లో జిల్లా స్థాయి అధికారులు 11 గంటలలోపు కార్యాలయానికి రావడం జరిగిందన్నారు. మిగతా కార్యాలయాల్లో దాదాపు జిల్లా స్థాయి అధికారులు రాలేదు అన్నారు. కొన్ని కార్యాలయాల్లో ఇద్దరు ముగ్గురు దిగు స్థాయి సిబ్బంది హాజరు కాగా, రెండు కార్యాలయాల్లో 80 శాతం వరకు సిబ్బంది హాజరయ్యారు అన్నారు. కొన్ని కార్యాలయాలు తలుపులు తెరుచుకోలేదన్నారు. దీనికి అంతటికీ కారణం పార్వతీపురం మన్యం జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ అదుపు తప్పిందని ఆరోపించారు. పాలనపై అవగాహన లేని పాలకులు, ఉన్నతాధికారుల అసమర్థత వలన ఈ పరిస్థితి నెలకొందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఉద్యోగుల్లో సుమారుగా 70 శాతం మంది విశాఖ, విజయనగరం తదితర ప్రాంతాల నుండి పార్వతీపురం జిల్లాకు రాకపోకలు సాగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వారి రాకపోకలంతా కార్యాలయ సమయాలు అంతా రైలు బండి దయపైన ఆధారపడి ఉంటుందన్నారు. రైలు రాకపోకలు దాదాపు వారంలో కొన్ని రోజులు అటు ఇటుగా ఉంటున్నాయి. దీంతో ఉద్యోగులు కార్యాలయానికి సకాలంలో రాని రోజులు ఉంటున్నాయన్నారు. కొంతమంది ఉద్యోగులు విశాఖపట్నం కొరాపుట్ ప్యాసింజర్, కొంతమంది గుంటూరు రాయగడ, కొంతమంది సమతా రైళ్లకు వస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ రైలు బళ్ళు వచ్చిన సమయానికే కార్యాలయాలకు వస్తున్నట్లు తెలిసిందన్నారు. రైలు దిగేసరికి పార్వతీపురం రైల్వే స్టేషన్ కి ఆయా ఉద్యోగుల కోసం సిబ్బంది ప్రభుత్వ వాహనాలతో సిద్ధంగా ఉండి కార్యాలయాలకు తీసుకు వెళ్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పార్వతీపురం పట్టణంతోపాటు కురుపాం, గుమ్మలక్ష్మీపురం, కొమరాడ, గరుగుబిల్లి తదితర మండలాల్లో పనిచేసే కొంతమంది ఉద్యోగులు కూడా అదే రైలుకు వచ్చి దూరంగా ఉన్న ఆయా మండల కార్యాలయాలకు వెళుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇక వారు ఏ సమయానికి కార్యాలయానికి వెళతారో వారికే ఎరుక అన్నారు. సాయంత్రం రైలు టైం చూసుకుని కార్యాలయ సమయంతో సంబంధం లేకుండా కొంతమంది ఉద్యోగులు ముందుగానే ఇళ్లకు వెళుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రాయపూర్ - విశాఖపట్నం, రాయగడ-గుంటూరు తదితర రైళ్ళను ఆశ్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు. అధిక శాతం ప్రభుత్వ ఉద్యోగుల్లో సమయపాలన లేకపోతే జిల్లా అభివృద్ధి పథంలో ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలే కాకుండా, జిల్లాలోని మండల కేంద్రాల్లో ఉన్న కార్యాలయాలు, వార్డు, గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఎప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు దృష్టి సారించి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## దేవాలయ నిర్మాణం పూర్తి చేసేది ఎవరు?



**డుంబ్రిగూడ,పెన్ పవర్,ఏప్రిల్ 17:-**మండల కేంద్రము గల చాపరాయి జలవిహారి నందు గతం లో స్థానికులతో టెండార్ వేసుకొని చాపరాయి నడపబడుచుండేది.కొన్ని సంవత్సరాల తరువాత చాపరాయిని పాడేరు ఐ టి డి ఎ వారు ఆదీనం లోకి తీసుకొన్నారు. గతంలో టెండర్ నిధులతో చాపారాయి అన్ని రకాలుగా అభివృద్ధి చేయుటకు ఐ టి డి ఎ అధికారులు హామీలు ఇచ్చారు. అదే విధంగా ఛాపరాయి నీ టెండర్ నిధులతో పిల్లలు అడుకో నుటకు జారు బల్లాలు,విద్యుత్ కాంతులు, పూల మొక్కలు,చుట్టూ ప్రహరీగోడ, నిర్మించారు కానీ దేవాలయం నిర్మాణం మాత్రం అధికారులు మరిచారు అని గ్రామస్తులు
అంటున్నారు. చాపరాయి నిధులతో వెంటనే దేవాలయం నిర్మాణం చెప్పట్టాలి అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే చాపరాయి లో వచ్చే నిధులతో దేవాలయం నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ద

## మండల పరిషత్ సహకారంతో అనంతగిరి పి.హెచ్.సి కి జాతీయస్థాయి గుర్తింపు వచ్చిందంటూ వైద్యురాలు డి.ఆర్ జ్ఞానేశ్వరీ




**అనంతగిరి పెన్ పవర్ ఏప్రిల్ 17.** అనంతగిరి పి.హెచ్. సి కి జాతీయస్థాయి గుర్తింపు లభించిందని, జాతీయ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వైద్య సేవలు అందిస్తున్న పీహెచ్సీలలో ఒక పిహెచ్సిగా అనంతగిరి అర్హత సాధించిందని వైద్యురాలు జ్ఞా నేశ్వరీ అన్నారు. ఆమె ప్రకటన ద్వార తెలిపిన వివరాలు. గత నెల 24న ఎన్ క్యూ ఏ ఎస్ (నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ టెండర్స్ బృందం) అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం సందర్శించడం జరిగిందని, గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు పథకం ద్వారా పిహెచ్సిని ఆధునికరించగా ఎన్ క్యూ ఏ ఎస్ ప్రమాణాలకు అనుగుణంగా, పి హెచ్సీని తీర్చిదిద్దేందుకు హాస్పిటల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో పాటు మండల పరిషత్ నిధులను కేటాయించి అన్ని సౌకర్యాలు ఉండే విధంగా తీర్చిదిద్దడంలో డాక్టర్ జ్ఞానేశ్వరి వైద్య సిబ్బంది సఫలీకృతమయ్యారని
హాస్పిటల్ డెవలప్మెంట్ నిధులు తో వైద్య పరికరాలను, కొనుగోలు చేయడంతో పాటు సిబ్బంది స్వచ్ఛందంగా కొన్ని మెరుగులు దిద్దేందుకు విరాళాలను సమకూర్చి ఆసుపత్రిలో మరి కొన్ని సౌకర్యాలకు చర్యలు తీసుకున్నారని,
అదేవిధంగా శిధిలావస్థలో ఉన్న ప్రహరీ, మెట్ల నిర్మాణాలకు మండల పరిషత్ నిధులు కేటాయించాలని ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎంపీడీవో ఏవి కుమార్ ను కోరగా 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కేటాయించారని, అదేవిధంగా పనులను సైతం నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ స్టాండర్డ్స్ బృందం పర్యటించే సమయానికి పనులను పూర్తిగా చేపట్టి జాతీయ నాణ్యత ప్రమాణాలను పాటించే పీహెచ్సీగా 91.64 పాయింట్లను సాధించిందని, అనంతగిరి పిహెచ్సి జాతీయ స్థాయి గుర్తింపు పొందేందుకు పూర్తిస్థాయిలో సాయ సహకారాలు అందించిన ఎంపీపీ శెట్టి నీలవేణికి ఎంపీడీవో ఏవీవీ కుమార్ కు
అనంతగిరి వైద్య బృందం జ్ఞానేశ్వరి,బేబీ జాహ్నవి,తో పాటు వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మా వైద్యులు పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తామని వీరు తెలిపారు.

## ఎస్.సి కార్పొరేషన్ రుణాలు కోసం దరఖాస్తు చేసుకోండి - కేఎన్ఆర్, ప్రకాష్

- గాజువాక బిజేపి కార్యాలయంలో ఎస్.సి రుణాల కోసం దరఖాస్తు నమోదు చేస్తున్న కేఎన్ఆర్, ములకలపల్లి ప్రకాష్




**గాజువాక : పెన్ పవర్ ,ఏప్రిల్ 14** పాతకర్నవానిపాలెం బిజేపి కార్యాలయంలో నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఎస్.సి కార్పొరేషన్ రుణాల కోసం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. ఎస్.సి మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జ్ ములకలపల్లి ప్రకాష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎస్.సి కార్పొరేషన్ ద్వారా అర్హులైన పేదలకు పది లక్షల రూపాయల వరకు రుణాలు అందజేస్తుందని అన్నారు. యాభై నుండి అరవై శాతం వరకు సబ్సిడీ ఉంటుందని అన్నారు. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తు చేసుకోవడానికి మే నెల 10వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. 21 సంవత్సరాల నుండి 50 ఏళ్ల వయసు ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. కుల దృవీకరణ పత్రం, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డ్ తో అనుసందానం అయి వుండాలని అన్నారు.
ఆన్ లైన్లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. తమ పార్టీ కార్యాలయంలో ప్రతి రోజు ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు ఉచితంగా అప్లికేషన్లు నమోదు చేస్తామని తెలిపారు. వికసిత్ భారత్ స్వర్ణాంధ్రప్రదేశ్ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ, సియం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పని చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు శ్రీనివాసరావు ,ప్రసన్నకుమారి, లక్ష్మి ,శంకరమ్మ ,మధు ,వరలక్ష్మి పాల్గొన్నారు

## కేపీఎల్ క్రికెట్ టోర్నీ విజేత కురుపాం కింగ్స్..

### విన్నర్స్, రన్నర్స్ జట్లు కు బహుమతులు అందజేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వీరేష్ దేవ్...





**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ -17.** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం సాయిబాబా గుడి ఏదురుగా ఉన్న గ్రౌండ్ వద్ద కురుపాం ప్రీమియర్ లీగ్ ఆర్గనైజర్స్ దొనక నవీన్, పెద్దింటి ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో గత నెల రోజులగా జరుగిన క్రికెట్ టోర్నమెంట్.విజేత గా కురుపాం కింగ్స్ జట్టు నిలిచింది.
గురువారం ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ ల్లో కొండవాడ జట్టు పై కురుపాం కింగ్స్ విజయం సాధించింది.
ముందుగా బ్యాటింగ్ చేసిన కొండవాడ జట్టు 16 ఓవర్లకు 10 వికెట్లు నష్టానికి 110 పరుగులు సాధించింది
విరామం అనంతరం బ్యాటింగ్ కి దిగిన కురుపాం కింగ్స్ జట్టు నాలుగు వికెట్లు మిగిలి ఉండగానే 111 రన్స్ చేసి కొండవాడ జట్టుపై విజయం సాధించింది.
విన్నర్స్ కు ప్రైజ్ మనీ 40,000 తో పాటు ట్రోఫీని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరి
చర్ల వీరేష్ చంద్ర దేవ్ చేతుల మీద గా అందించారు.
రన్నర్స్ గా నిలిచిన కొండవాడ జట్టుకు 20000 రూపాయల ప్రైజ్ మనీ తో పాటు ట్రోఫీతో ని అందజేసిన మాజీ జెడ్పిటిసి అందవరపు కోటేశ్వరరావు.
థర్డ్ ప్రైస్ లిక్కిడి టీంకు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు 10000 రూపాయలతో పాటు ట్రోఫీని అందజేసారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆదిల్,శెట్టి నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ జి.రమణమూర్తి, వంశి, రమేష్ సుకేష్ చంద్ర పండా, త్రిపుర, తదితరులు పాల్గొన్నారు.

## కింజంగి లో ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సభ






**వంగర పెన్ పవర్ ఏప్రిల్ 17:**మండలంలో మరువాడ ప్రకృతి వ్యవసాయ యూనిట్ పరిధి లో గల కింజంగి గ్రామం లో ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జి ఎ సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో పంచాయతీ సెక్రటరీ పి.సన్యాసినాయుడు పాల్గొని ఆయన మాట్లాడుతూ
ఇప్పుడు వున్న పరిస్థితి లో వ్యవసాయం చేయడం రైతులకుబహు భారం గా వుంది అని పెరుగుతున్న రసాయన ఎరువులు
ధరలు అవి కూడా అవసరానికి అందుబాటులో లేకపోవడం రైతు పెట్టిన పెట్టుపడి కూడా రాని పరిస్థితిని రైతు ఎదుర్కొంటున్నారు . అని భవిష్యత్ లో వ్యవసాయం చేయ టానికి రైతులుభయపడు తున్నారు.అని ఇప్పటి పరిస్థితి లో ప్రకృతి వ్యవసాయం చెయ్యడం ఒక్కటే మార్గం అని ఆయన అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో దమ్ముకు ముందు నవద్యాన్యాలు భూమి లో వేసుకుని వరి పంట వేసుకుంటే
భూమి సారాన్ని పెంచి ఎరువులు భారం తగ్గుతాయి అని మరియు మన పిల్లల కి ఆరోగ్య కరమైన ఆహారాన్ని ఇవ్వడమే కాకుండా
భూమిని కూడా సారవంతంగాతయారు .చేసుకోవచ్చని ఆయన అన్నారు. తక్కువ ఖర్చు తో కూడిన ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో తయారు అయినా కషాయాలు సిబ్బంది సలహా తో తయారు చేసుకుని పంటకు పండించు కోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ బలిజిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొని రైతులు ప్రతిఒక్కరూ ఒక అర ఎకరం భూమిలో ప్రకృతి వ్యవసాయం చెయ్యాలి అని రైతులు కు సూచించారు .అనంతరం గత సంవత్సరం నవధాన్యాలు వేసి మంచి దిగుబడి సాధించిన వేమిరెడ్డి సూర్యనారాయణ ,వేమిరెడ్డి తిరుపతి రావు లు తమ అనుభవాలు తెలియ
చేశారు.సూర్యనారాయణ కి తిరుపతి రావు లకు సెక్రటరీ ,శ్రీనివాసరావు లు దుశ్శాలువు కప్పి
సత్కరించారు.యూనిట్ ఇన్చార్జి సింహాద్రి నాయుడుమాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయంపై శ్రద్ధ వహించి ప్రతి ఒక్కరు. ప్రకృతి వ్యవసాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో వి ఏ ఏ ఎం, రమ్య , ఐ సి ఆర్ పి వి పోలినాయుడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీలతో ఎంపీపీ బోయిన కుమారి సమీక్ష



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ బోయిన కుమారి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తో కలిసి ఈవోపీఆర్డి, పంచాయతీ సెక్రెటరీలతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం చేపడుతున్న సర్వేలలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏవో ఇమ్మానియేల్, ఈవో పీఆర్డి పాపారావు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల పట్ల అటవీ శాఖ అధికారుల తీరు సరికాదు..

- తీరు మారకుంటే తీవ్రంగా ప్రతి ఘటిస్థాం...



**కురుపాం,పెన్ పవర్, ఏప్రిల్ -17:**గిరిజనులు కొండల్లో పండినటువంటి చింతపండు, కొండచిపుర్లు తదితర అటవీ పలసాయాలను అమ్ముకోవడానికి వస్తుంటే అటవీశాఖ అధికారులు గిరిజనులను అడ్డుకోవడం సమంజసం కాదని గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కురుపాం లో గల రావాడ జంక్షన్ వద్ద గిరిజనులతో కలిసి అటవీ శాఖ అధికారులు తీరుపై నిరసన తెలియజేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ గురువారం కురుపాం లో జరిగినటువంటి వారపు సంతకు గిరిజన ప్రజలు వాహనాలతో చింతపండును తీసుకువస్తుంటే మార్గమధ్యంలో అటవీ శాఖ అధికారులు అడ్డుకొని అమ్మడానికి వీలులేదని గిరిజనులను హెచ్చరిస్తూన్నారని గిరిజన ప్రజలు కొండలను సాగు చేస్తూ పోడు వ్యవసాయం చేస్తున్నారని ఆ కొండల్లో పండినటువంటి అటవీ పలసాయాలను కూడా గిరిజనులకే హక్కు ఉంటుందని ఆ పలసయాలను అమ్ముకోవడానికి వస్తుంటే అడ్డుకోవడం సమంజసం కాదని కావున తక్షణమే అటవీ శాఖ ఉన్నత అధికారులు స్పందించి ఇటువంటి సంఘటనలు మరల పునరుద్ధరణ కాకుండా చూసుకోవాలని లేనిచో గిరిజనులందరిని పెద్ద ఎత్తున కదిలించి అటవీశాఖ కార్యాలయాలు ముందు ధర్నా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

## అంగన్వడీ భవనం ప్రారంభం



**డుంబ్రిగుడ, పెన్ పవర్,ఏప్రిల్ 17:-** మండలంలోని కించుమండ పంచాయతీ కొసొంగుడలో అంగన్వడీ భవనాన్ని ఆ పంచాయతీ సర్పంచి చెల్లమ్మ గురువారం ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు భవన కష్టాలు తీరిందని ఆమె అన్నారు. సంపూర్ణంగా పోషకాహారం అమలయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆమె కోరారు. ఉప సర్పంచి సంజీవ్, పంచాయతీ కార్యదర్శి విజయ్కుమార్, వార్డు సభ్యులు కెసుబో, అప్పన్న, చంద్రమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సభలో స్టాల్ సీడ్స్ ప్రదర్శన






**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 17.పెన్ పవర్.**చెముడుగూడ గ్రామంలో. గురువారం నాడు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభను సర్పంచ్.నిమ్మల. చంద్రకళ. అలాగే ఉప సర్పంచ్.మండంగి సుష్మ. పంచాయతీ సెక్రెటరీ. మండంగి అశోక్. ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. అలాగే సర్పంచ్ నిమ్మల చంద్రకళ మాట్లాడుతూ.2025 మరియు 2026 సంవత్సరం నాటి బడ్జెట్ ఆమోదంపై చర్చించుటకై ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. అలాగే పంచాయతీ సెక్రెటరీ. మాట్లాడుతూ పిసా చట్టాన్ని ఉద్దేశించి గ్రామస్తులకు హక్కుల గురించి ఆయన వివరించారు. అనంతరం అందులో భాగంగా గుమ్మలక్ష్మీపురం యూనిట్ ఇంచార్జ్ కిమిడి భూషణ్ రావు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం స్టాల్స్ ను ప్రదర్శించడం జరిగింది. యూనిట్ ఇన్చార్జ్. భూషణ్ రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అనేది కన్న తల్లి లాంటిది. భగవంతుడు ఇచ్చిన వరం.దానిని మనము ఎన్నటికీ మరువలేమని రైతులకు హితోవ పలికారు. ప్రకృతి వ్యవసాయం వల్లన ఉపయోగాలను రైతులకు ఆయన వివరిస్తూ.

ప్రకృతి వ్యవసాయ సంబంధించిన నవధాన్యాలు పి.ఎం.డి.ఎస్ విత్తనాలను వాటి ఉపయోగాల గురించి ఆయన రైతులకు వివరించారు.ఒక ఎకరాకు 18 నుండి 30 రకాలు విత్తనాలు అలాగే ఒక ఎకరాకు 12 కేజీల నుండి 25 కేజీలు విత్తనాలు అవసరమని.అలాగే ఇందులో పప్పు దినుసులు.చిరుధాన్యాలు. ఆకుకూరలు.తీగజాతులు.సుగంధ ద్రవ్యాలు.కొన్ని రకాల కూరగాయల విత్తనాలు.పొలంలో జల్లుకోవాలని. అలాగే ఆర్.ఎస్.కె సహకారంతో పిల్లిపెసర.కట్టెజనము.జిలుగులు.కలిపి రైతులు పొలంలో వేసుకోవడం వలన భూమికి కావలసిన భూషారం. మరియు మొక్కుకు కావాలని పోషకాలు పుష్కలంగా అందించి.వానపాములను.ఉత్పత్తిఅవుతాయని.దానివలన వేసుకున్న పంటలను మంచి దిగుబడులును సాధించవచ్చని రైతులకు ఆయన వివరించారు. మరియు ఎటువంటి ఎరువులు పురుగుమందులు లేకుండా మంచి దిగుబడి సాధించవనని. ఆయన రైతులకు వివరించారు.విత్తనాల స్టాల్స్ ను సచివాలయం సిబ్బంది పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పిసా చట్టం ప్రెసిడెంట్. సచివాలయం సిబ్బంది. అగ్రికల్చర్ అసిస్టెంట్,చైతన్య. ఆశా వర్కర్లు అలాగే సిహెచ్ డబ్ల్యూ.లు ఐ.సి.ఆర్పి.ఎస్, పద్మ. సరోజిని. రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో పట్టుబడ్డ 85.89 లీటర్ల నాటు సారా, నల్ల బెల్లం ధ్వంసం





**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 17:**చోడవరం ఎక్సైజ్ పరిధిలో గత ఆరు నెలలుగా వివిధ కేసుల్లో పట్టుకున్న నాటు సారా, మద్యం బాటిల్స్, నల్లబె ల్లాన్ని ఎక్సైజ్ అధికారులు గురువారం ధ్వంసం చేశారు.విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అనకాపల్లి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ టి.రాజశేఖర్ ఆధ్వర్యంలో చోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.వి పాపునాయుడు మధ్యవర్తుల సమక్షంలో 3329 కేజీల నల్ల బెల్లము, 85.89 లీటర్ల నాటు సారాయి మరియు 305 (180ఎమ్.ఎల్ పరిమాణం) మద్యం బాటిల్స్, 7 బీర్ బాటిల్స్ (650ఎమ్.ఎల్ పరిమాణం) ను ధ్వంసం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కె.హనుమంతు ,వారి సిబ్బంది పాల్గొన్నారు.

## పీటీజీ గిరిజనులకు పాదరక్షల పంపిణీ.

**డుంబ్రిగుడ, పెన్ పవర్,ఏప్రిల్ 17:-** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 7న మండలంలోని పోతంగి పంచాయతీ పీవీటీజీ పెదపాడులో పర్యటించారు. ఆ గ్రామస్తులతో ముఖాముఖీ కార్యక్రమంతో మమేకమయ్యారు. సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన పాదరక్షలు లేకుండా అక్కడి గిరిజనులు ఉండడంపై చలించిపోయారు. ఆ కార్యక్రమంలో ఘనంగా స్వాగతించి చెప్పులు లేకుండా నేరుగా ఆయనతో పాంగి మిత్తు అనే గిరిజన వృద్ధురాలు పాదరక్షలు లేకుండా నడుస్తూ మమేకమయ్యారు. గిరిజనుల వినతితో గ్రామాభివృద్ధికి అన్ని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. దీనిలో భాగంగానే ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం యంత్రాంగం నుంచి చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎంతమంది ఉన్నారు. ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. వారికి ఏ సైజులో చెప్పులు అవసరమో సర్వేను చేయించారు. సర్వేను పూర్తి చేసిన యంత్రాంగం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆ యన కార్యాలయ సిబ్బందితో గురువారం పాదరక్షలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు, వార్డు సభ్యుడు రాముునాయుడు సమక్షంలో పాదరక్షలు పంపిణీ చేశారు.87 కుటుంబాలు నుంచి 345 మంది గిరిజనులకు పాదరక్షలు పంపిణీ చేశారు. ఏపీఎం దొరబాబు, షీల్డ్ అసిస్టెంట్ శాంతకుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బత్తుల.





**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 17:**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో చోడవరం నియోజకవర్గం చోడవరం పట్టణంలో జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో జరిగిన దివ్యాంగులకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగంతో పాటు ముఖ్య అతిథిగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ దివ్యాంగులు అంటే చాలా మందికి చిన్నచూపు కాని అన్ని ఉన్నవారికంటే వారు ఏ మాత్రం తీసిపోకుండా తమ శక్తి సామర్ధ్యాలను ప్రదర్శిస్తున్నారు. దివ్యాంగులు వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను వినియోగించుకుని పురోగతి వైపు అడుగులు వేయాలి. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు,నారా లోకేష్ దివ్యాంగుల మెరుగైన జీవనానికి ఎంతో కీలకం అయిన విద్య, ఉపాధి, ఆరోగ్యం, సంరక్షణ, సాంకేతికరంగాల్లో వారికి అవకాశాలను అందించడంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా అందుబాటులో ఉంటుంది అని తాతయ్య బాబు అన్నారు. ఈరోజు %దీక్షితశ్రీవ ఖం - 23, దీక్షితీం జ.ఎశ్రీవం - 09, జా జమ్ముఖతీం - 46, జతీక్షిష్ర తీం జ.ఎశ్రీవ - 09, =శ్రీశ్రీక్షీవతీ - 08, ఎవీ - 13, ఎతీం జ.ఎశ్రీవం - 12, జొప్రవశ్రీ జమ్ముఖతీం - 73, ఎముతీఅశ్ర ^ఆఃం% - 69 మొత్తంగా 262 మంది లబ్ధిదారులకు ఉపకరణాలు పంపిణీ చేయడం పట్ల పిల్లల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి %ఙ%.అప్పారావు నాయుడు, %సాా ^రాఃజ% జయ ప్రకాష్, %×జు% కోఆర్డినేటర్ శకుంతల, %వీఎా% రామారావు, %ప్రీణా% ఆ%శీ%జనేయులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డెడ నాగ గంగాధర్, %వీజూా% సింహాచలం, %తా+ఎూ ఎవీ% ఐ.వెంకట రామిరెడ్డి, %తా+ఎూ% చైర్మన్ సత్తిబాబు, ఎంపీటీసీ కొట్టపు రూప ఇతర అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 19 ఏప్రిల్ 2025 న శాంతియుతంగా 2008 నో కాన్ఫిడెన్స్ మోషన్ నియమావళి ప్రకారం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 17** :జీవీఎంసీలో నో కాన్ఫిడెన్స్ మోషన్ కార్యకలా పాలను 19 ఏప్రిల్ 2025 న శాంతియుతంగా, స్నేహపూర్వక వాతావరణంలో మరియు 2008 నో కాన్ఫిడెన్స్ మోషన్ నియమావళి ప్రకారం నిర్వహించుటకుఅనుమతించగలరు,సంబంధించి. మేము, సం తకం చేసిన వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయ కులము, మీ ప్రభుత్వ దృష్టికి క్రింది అంశాలను తెలియజేస్తూ, తగిన చర్యలు తీసు కోవాలనిందిగా వినయపూర్వకంగా కోరుతున్నా ము.ప్రస్తుత జీవీఎంసీ మేయర్ పై నో కాన్ఫిడె న్స్ మోషన్ 19 ఏప్రిల్ 2025న జీవీఎంసీ కార్యా లయంలో మీ ఆధ్వర్యంలో జరగనుంది. ఈ కార్య కలాపాలు శాంతియుతంగా మరియు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించ బడాలి. అధి కార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఉత్కం ఠభరిత వాతావరణం ఉన్నందున ఈ సమావేశా న్ని అత్యంత నిబంధనలతో నిర్వహించాల్సిన అవసరం ఉంది.కాబట్టి, క్రింది జాగ్రత్తలు తీసుకో వాలని మనవి జీవీఎంసీ కార్యాలయ ప్రాంగణం లో నో కాన్ఫిడెన్స్ మోషన్ జరిగే సమయంలో తగిన సంఖ్యలో సిసిటీవి కెమెరాలు ఏర్పాటు చేయబడాలి. ఈ కార్యకలాపాలను నిరంతరం వీడియో రికార్డ్ చేయాలి.అనధికార వ్యక్తులు లేదా వాహనాలు 19 ఏప్రిల్ 2025న జీవీఎంసీ ప్రాంగణంలోకి ప్రవేశించకూడదు. సమావేశ హా లులో ప్రవేశించే ప్రతి ఒక్కరిని కఠినంగా తనిఖీ చేయాలి. అనధికార వ్యక్తులు/వాహనాలు కను గొనబడితే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలి. జీవీఎంసీ కార్యాలయ ప్రాంగణం లోని అన్ని ప్రాంతాల్లో తగిన సంఖ్యలో భద్రతా సిబ్బందిని నియమించాలి. అంతర్జాతీయ శక్తు లు, హానికర పదార్థాలు, ఆయుధాలు ఇతర వ్య తిరేక శక్తుల ప్రవేశాన్ని నిరోధించుటకు కఠినం గా తనిఖీలు జరగాలి.

19 ఏప్రిల్ 2025న నిర్వహించబోయే నో కాన్ఫి డెన్స్ మోషన్ 2008 నిబంధనల ప్రకారం నిర్వ హించబడునట్లు దయచేసి చూస్తు ఉండగల రు.

## “మహిళా రక్షణకు కలిసికట్టు గా” విశాఖ నుంచి శ్రీకారం

- ప్రేమ పేరుతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- యువతకు హోం మంత్రి అనిత హితవు
- పోక్సో కేసుల్లో 60 శాతం మంది నిందితులు 18- 20 ఏళ్ల లోపు వాళ్లే ఉండటం శోచనీయ మని వ్యాఖ్య
- పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని
- యువతకు సూచన, స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్టుగా పెట్టేందుకు యోచన





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఏప్రిల్ 17** :తెలిసీ తెలియని వయసులో ప్రేమ ఉచ్చులో పడి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని, లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దాని సాధన కోసం నిరంతరం శ్రమించాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత హితవు పలి కారు. ప్రేమ అనే ముసుగులో యువత బలైపో తున్నారని, ఆవేశంలో చేసిన తప్పులకు జైలు పాలవుతు న్నారని విచారం వ్యక్తం చేశారు. పోక్సో కేసుల్లో 60 శాతం మంది 18–20 ఏళ్ల లోపు వారే ఉండ టం శోచనీయమని పేర్కొన్నా రు. విశాఖపట్టణం లో ఉడా చిల్డ్రన్ ఎరీనా వేదికగా విశాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో “మహిళా రక్షణకు కలిసికట్టు గా” అనే రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించిన హోం మంత్రి యువతను ఉద్దేశించి పలు అంశా లపై మాట్లాడారు. రాష్ట్రంలో మొదటిసారిగా మహిళ రక్షణకు కలిసికట్టుగా అనే కార్యక్రమా నికి విశాఖ నుంచి శ్రీకారం చుట్టామని, మహి ళల రక్షణకు, ధైర్యానికి ఇదొక చక్కని వేదిక అవుతుందని మంత్రి పేర్కొన్నారు.యువత వంద సంవత్సరాల జీవితం కోసం ఆలోచించా లని, లక్ష్యాలను నిర్దేశించుకొని సాధన కోసం తపించాలని సూచించారు. ఇతర భ్రమల్లో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు చేసుకోవాలన్నారు. మన కోసం నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలని సూచించారు. పోక్సో కేసుల్లో 60 శాతం మంది నిందితులు 18–20 సంవత్సరాలు లోపే వారే ఉండటం బాధాకరమని, ఇటీవల సెంట్రల్ జైల్ తనిఖీలో గంజాయి కేసుల్లో పట్టుబడిన వారిలో చాలా మంది చిన్నవయసు వారే ఉన్నారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. చట్టాలపై అవగాహన లేకపోవటం వల్లనే ఇదంతా జరుగుతుందని, పోక్సో, ఇతర చట్టాలపై యువతకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గంజాయి యువత భవిష్యత్ ను నాశనం చేస్తుందని, దానికి యువత దూరంగా ఉండాలని సూచించారు. ఏయూలో చదవటం అదృష్టంగా భావించాలి.ఏయూలాంటి విద్యా సంస్థలో చదవటం అదృష్టంగా భావించాలని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి విద్యా వ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడేందుకు చర్యలు చేపడుతు న్నామని, దానిలో భాగంగా రాజకీయాలకు అతీతంగా వీసీని నియమించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎవరినీ హౌస్ అరెస్టులు చేయలేదని గుర్తు చేశారు. తిరుపతి లో ఎవరిని నిర్బంధించలేదని సమావేశంలో భాగంగా పేర్కొన్నారు. విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి, ఏయూ వీసీ రాజశే ఖర్ యువతకు పలు అంశాలపై ఉపదేశం చేశా రు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, ఇతర విద్యా సంస్థల విద్యార్థులు,తదితరులు కార్య క్రమంలో పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతం వై సి పి లో పెను తుఫాన్ టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో పత్రిక సమావేశం

- సమావేశంలో కంటనీరు పెట్టుకున్న నాగిరెడ్డి
- తనయుడు తీరు పై అసహనం వ్యక్తం చేసిన తిప్పల



**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 14**

వైసీపీలో కార్పొరేటర్ గా కొనసాగుతూ తాజాగా నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో జనసేనలో చేరిన 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి తీరుపై తండ్రి,మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రి మాటను కాదని వేరే పార్టీలో చేరడంపై నాగిరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల తన కుటుంబంలో జరిగిన పరిణామాలపై ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీలో సముచిత స్థానం,అనేక పదవులు పొందిన తమ కుటుంబంలో పెద్ద కుమారుడు వంశీరెడ్డి తన మాటను సైతం లెక్కచేయకుండా జనసేనలో చేరాడని అన్నారు.

తొలినుంచి వంశీ వ్యవహార శైలి తనకు నచ్చలేదని అయినప్పటికీ సర్దుకుపోతూ వచ్చానని తెలిపారుపార్టీ మారుతాడని కానీ,ఆ ఆలోచనలు ఉన్నట్టు ఏరోజూ తనకు చెప్పలేదని పేర్కొన్నారు.ఇంట్లో పెద్ద కుమారుడే ఇలా చేస్తాడని అనుకోలేదని ఇది తనను బాధించిందని అన్నారు.వంశీ వెళ్లినంత మాత్రాన వైసీపీకి జరిగే నష్టం ఏమీ లేదన్నారు.గాజువాకలో పార్టీ బలంగానే ఉందని మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# ఎవ్వరిని ఎదగనీయకుండా విశ్వరూపం

**ఏలూరు, ఏప్రిల్ 17, పెన్ పవర్:** మర్రి చెట్టు నీడలో ఏ చెట్టూ ఎదగదంటారు.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వటవృక్షంతో మాజీ మంత్రి విశ్వరూప్ కుటుంబాన్ని ఆ పార్టీలోనే కొందరు నేతలే ఉదాహరణగా చెప్పుకుంటున్న వేళ.. వైసీపీ అధిష్టానం అందరికీ షాక్ ఇచ్చే న్యూస్ విడుదల చేసింది. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత మంత్రి పదవిని దక్కించుకున్న విశ్వరూప్.. ఆ తరువాత మంత్రివర్గ విస్తరణలో వైసీపీలో హేమాహేమీలుగా ముద్ర వేసుకున్న పేర్ని నాని, కొడాలి నాని లాంటి వాళ్లే మంత్రి పదవిని కోల్పోయినా విశ్వరూప్ మాత్రం మళ్లీ మంత్రి పదవిని కాపాడుకోవడమే కాకుండా ఇంకా మంచి పోర్టుపోలియో దక్కించుకున్నారు. పార్టీ టిక్కెట్టు విషయంలో టిక్కెట్టు దక్కించుకున్న విశ్వరూప్ ఓటమి తరువాత వైసీపీ జిల్లా అధ్యక్షునిగా పదవిని సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా వైసీపీ విడుదల చేసిన ఓ ప్రకటనలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఆయన తనయుడు శ్రీకాంత్‌ను నియమిస్తూ పార్టీ అధినేత జగన్ నిర్ణయం తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది..ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన అమలాపురంలో విశ్వరూప్ పార్టీలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ద్వితీయశ్రేణి నాయకులను ఎవ్వరినీ ఎదగనీయరన్న ఆరోపణలు ఆ పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. రేపన్నాక పార్టీలో టిక్కెట్టు రేసులో అడ్డువస్తారన్న ఆలోచనతోనే ఆర్థికంగా, సామాజికంగా బలం ఉన్నవారు ఎవ్వరైనా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తుంటే ఏదోలా వారిని తన అనుచరగణంతో అడ్డుకట్టవేసే ప్రయత్నం చేస్తుంటారన్న విమర్శలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో చురుగ్గా ఉండే దళిత నాయకులకు పోటీచేసే అవకాశం కల్పించకపోవడం, వారిని కలుపుకోకుండా పక్కనపెట్టడం వంటి చర్యలుతో చేదు అనుభవాన్ని చవిచూసిన వారు చాలా సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేసిన సందర్భాలు నియోజకవర్గంలో కనిపించాయి. ఈ కారణంచేతనే చాలా మంది పార్టీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారని చెబుతుంటారు. తాజాగా వైసీపీ ప్రకటించిన పార్టీ పదవుల్లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్త పదవులు దక్కించుకోవడంపై వైసీపీలోనే అసంతృప్తి జ్వాలలు నివురుగప్పిన నిప్పులా మారాయి.కోనసీమలో దళిత వర్గం నుంచి వైసీపీలో కీలక నేతగా ఉన్న పినిపే విశ్వరూప్ ఆపార్టీ చాలా ప్రాధాన్యతనిస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే దళిత వర్గంలోనే చాలా మంది ఔత్సాహిక కీలక నాయకులున్నా వారు కేవలం పార్టీ కార్యకర్తలుగానే మిగిలిపోతున్నామన్నది వారి వాదన కాగా తాజా పరిణామాలను పరిశీలిస్తే కోనసీమలో ఎస్సీ వర్గం నుంచి విశ్వరూప్ కుటుంబం తప్ప వేరే ఆప్షన్ లేదన్నట్లుగా రెండు కీలక పదవులు కట్టబెట్టడం చూస్తే ఇదే ఆలోచనలో ఉందా అన్నది స్పష్టం అవుతుంది. అయితే పార్టీ తీసుకున్న ఈనిర్ణయం పట్లా సొంత పార్టీలోనే విమర్శలు ఎదురవుతున్నాయి.. విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ అనే వాలంటీరు హత్యకేసులో అభియోగాలను ఎదుర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితునిగా ఉన్నారు కూడా. అయితే అవేమీ వైసీపీ పట్టించుకోకుండా తాజాగా ప్రకటించిన పదవుల్లో డాక్టర్ శ్రీకాంత్‌కు కీలకమైన అమలాపురం అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్త పదవిని కట్టబెట్టింది.

గత కొన్ని రోజులుగా జిల్లా అధ్యక్షుడ్ని మారుస్తారన్న ప్రచారం జోరుగా సాగినా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్‌నే కొనసాగిస్తారని, ఆయన తనయుడు శ్రీకాంత్ విషయంలో వాలంటీర్ హత్య కేసు అభియోగాలు అడ్డంకిగా మారతాయని అంతా భావించారు. అయితే వైసీపీ అధిష్టానం నిర్ణయం స్థానికంగా చర్చకు దారితీసింది. మొన్నటి సాధారణ ఎన్నికల్లో అమలాపురం వైసీపీ అసెంబ్లీ టిక్కెట్టు విషయంలో తండ్రీ కొడుకుల మధ్య వార్ నడిచిందని గుసగుసలు వినిపించాయి. ఒక దశలో తన తండ్రి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా టిక్కెటు తనకే కేటాయించాలని శ్రీకాంత్ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే అమలాపురంలో పోటీచేసేది నేనే అంటూ విశ్వరూప్ ప్రకటించడంతో ఆ వివాదం సద్దుమణిగింది. అయితే ఆ తరువాత శ్రీకాంత్ నియోజకవర్గానికి దూరం అయ్యారు. అయితే దీనిపై కూడా పలు విమర్శలు వచ్చాయి. తండ్రికి అమలాపురం, కుమారునికి పి.గన్నవరం టిక్కెట్టు కేటాయిస్తారనే ఈతరహా మైండ్ గేమ్ ఆడారన్న గుసగుసలు వినిపించాయి..

# కరకట్ట గెస్ట్ హౌస్ లలో ఏం జరుగుతున్నాయి...

**విజయవాడ, ఏప్రిల్ 17, పెన్ పవర్:**

ఆంధ్రప్రదేశ్ అధికార వర్గాల మధ్య నెలకొన్న విభేదాలు ముదిరి పాకాన పడ్డాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు పట్టు సాధించే క్రమంలో జరుగుతున్న పరిణామాలు ప్రభుత్వానికి తలవొంపులు తెచ్చేవిగా మారుతున్నాయి. నిఘా వర్గాలకు తెలిసినా పూర్తి స్థాయి సమాచారాన్ని ఉన్నత స్థాయిలో నివేదించక పోవడంతో ప్రభుత్వ ప్రతిష్ట మసకబారుతోందనే విమర్శలు ఉన్నాయి. .ఏపీ ముఖ్యమంత్రి ఉండవల్లి నివాసానికి కూతవేటు దూరంలో. కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌ల్లో జరుగుతున్న కార్యకలాపాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సార్లు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటిలో జరుగుతున్న పార్టీల్లో ఇటీవల ఓ ఉన్నతాధికారిని హనీ ట్రాప్ చేశారనే వార్తల నేపథ్యంలో పార్టీల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కృష్ణా కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌లతో పాటు, మంగళగిరి ప్రాంతంలో వారాంతాల్లో ఉన్నత స్థాయి అధికారుల కోసం ఏర్పాటు చేస్తున్న పార్టీల వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో పనులు చక్కబెట్టే పవర్ బ్రోకర్లు వీటిని నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.కృష్ణానది వెంబడి ఉన్న గెస్ట్‌హౌస్‌లతో పాటు స్విమ్మింగ్ ఫూల్స్, శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. కొందరు ఉన్నతాధికారులు వ్యాయామం కోసం, విరామ సమయాల్లో ఇక్కడ సేదతీరుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం జరిగిన పార్టీపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.అర్థరాత్రి వరకు సాగిన ఈ పార్టీ వీడియోలను కొందరు సేకరించి ప్రభుత్వానికి చేరవేశారు. ఇదంతా పథకం ప్రకారం జరిగిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కరకట్ట వెంబడి ఉన్న వనంలో జరిగిన పార్టీపై నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో కొందరు అధికారుల బదిలీలు జరిగాయి.మరోవైపు పథకం ప్రకారం పార్టీకి ఆహ్వానించి తనను బలి చేశారని ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అధికారి సన్నిహితుల వద్ద వాపోతున్నారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందని ఆయన చెబుతున్నారు.కరకట్ట పార్టీలో పాల్గొన్న వారి వ్యవహార శైలిపై ప్రభుత్వం ఆగ్రహంతో ఉన్నా అక్కడ జరిగిన పార్టీ, దాని నిర్వాహకులపై ఎలాంటి చర్యలు లేకపోవడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ముఖ్యమంత్రి నివాసానికి చేరువలో తరచూ ఈ తరహా కార్యక్రమాలు జరుగుతున్నా వాటిని కట్టడి



చేయక పోవడం వెనుక గుట్టు అంతు చిక్కడం లేదు. ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్న అధికారులకు వల వేసి వారిని ఉచ్చులోకి దించుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ శాఖల్లో త పనులు చక్కబెట్టుకోడానికి వారిని ప్రలోభాలకు గురి చేసి పబ్బం గడుపుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల కృష్ణా తీరంలో జరిగిన పార్టీపై ప్రభుత్వం తీవ్రంగానే స్పందించినా అక్కడ ఏమి జరిగిందో బయటకు పొక్కనివ్వకుండా జాగ్రత్త పడ్డారు. పార్టీలో మద్యానికి మాత్రమే పరిమితమయ్యారా, చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడ్డారా అనే దానిపై స్పష్టత రాలేదు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు జరిగితే ఘటన జరిగిన ప్రదేశంలో పోలీసులు ఏం చర్యలు చేపట్టారనే దానిపై కూడా స్పష్టత లేదు. ఈ తరహా కార్యక్రమాల నిర్వాహకుల్ని కట్టడి చేస్తున్న దాఖలాలు కూడా లేవు. హై ప్రొఫైల్ వ్యక్తుల కనుసన్నల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఏపీలో కొందరు అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చినా అవి ముఖ్యమంత్రి వరకు చేరడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు సన్నిహితులతో కలిసి వసూళ్లకు పాల్పడుతున్నారంటూ ఇటీవల పత్రికల్లో కథనాలు సైతం వెలువడ్డాయి.ఈ క్రమంలో అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం కూడా చర్చనీయాంశంగా అయ్యింది. కొందరు అధికారుల భార్యలు విజయవాడ నగరంలోని స్టార్ హొటళ్లలో ప్రత్యేకంగా కార్యాలయాలను, బొటిక్‌లు నిర్వహిస్తూ ప్రభుత్వ పనులు చక్కబెడుతున్నారని ప్రతి పనికి రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరిగింది.ఆరేడుగురు అధికారులపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చినా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి క్లీన్ చిట్ ఇచ్చేశారని ఐఏఎస్ అధికారులు గుర్తు చేస్తున్నారు. 2018లో ఓ అధికారి క్రమశిక్షణా రాహిత్యంపై అప్పటి డీజీపీ ఠాకూర్ నివేదిక ఇచ్చినా వాటిపై చర్యలు తీసుకోలేదని, నివేదికలో ఉన్న ఆరోపణల్ని వ్యక్తిగత అంశాలుగా పరిగణించి వదిలేశారని సదరు అధికారి ఇప్పుడు కీలక బాధ్యతల్లో ఉన్నారని, వ్యక్తిగత అలవాట్ల ఆధారంగా కొందరిని టార్గెట్ చేయడం ఏమిటనే చర్చ జరుగుతోంది.

# చెల్లెమ్మకు దారేదీ...

**హైదరాబాద్ పెన్ పవర్:**

వైఎస్ షర్మిల పయనమెటో తెలియడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆమెకు రాజకీయంగా ఎలాంటి పదవి లభించే అవకాశాలు కనిపించడం లేదు. దేశంలో ఇండి కూటమి వచ్చే సంకేతాలు అస్సలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ ఇక కోలుకునే పరిస్థితి లేదు. నాయకులు లేరు. క్యాడర్ లేని పార్టీని ప్రజలు ఆదరించరన్నది అందరికీ తెలిసిందే. మరొక వైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై ఉన్న నేతల్లోనూ అసంతృప్తి నెలకొంది. ఆమె మీడియాకు మాత్రమే పరిమితమవుతున్నారని, పీసీసీ చీఫ్ గా పార్టీ బలోపేతానికి ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి. అనేక మంది కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పార్టీని వీడి వెళ్లిపోతున్నారు.. అప్పుడప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడకు రావడం వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం, చంద్రబాబు ప్రభుత్వంపై నామమాత్రపు ఆరోపణలకు దిగుతూ ఆమె మమ అనిపించేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమైన నేతలందరూ పార్టీని వదిలి వెళ్లిపోయారు. సొంత జిల్లాలోనూ ఆమెకు గ్రిప్ దొరకడం లేదు. గత ఎన్నికల్లో జగన్ ను ఓడించగలిగానన్న తృప్తి మినహాయించి ఆమెకు రాజకీయంగా ఒరిగిందేమీ లేదు. కాంగ్రెస్ పార్టీలో తన తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విలీనం చేసినప్పుడు రాజ్యసభ పదవి ఇస్తామని చెప్పారన్న ప్రచారం జరిగింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీ మేరకే షర్మిల ఈ స్టెప్ తీసుకున్నారని కూడా చెబుతారు. అయితే ఇప్పుడు వైఎస్ షర్మిలను కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. డీకే శివకుమార్ ను ఇటీవల కలసినప్పుడు కూడా ఆయన కూడా రాజ్యసభ విషయంలో తన నిస్సహాయతను వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏమీలేని రాష్ట్రంలో చీఫ్ గా ఉన్న నేతకు రాజ్యసభ పదవి ఇవ్వడం అనవసరమని బహుశ కేంద్ర నాయకత్వం భావించి ఉండవచ్చు. కాంగ్రెస్ లో సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. రాహుల్ గాంధీ, సోనియాకు అత్యంత ఆప్తులైన నేతలు అనేక మంది పెద్దల సభలో తమకు స్థానం దక్కుతుందని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో టెన్ జన్ పథ్ వైఎస్ షర్మిల వైపు చూసే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పుడు కాదు కదా.. వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకునే అవకాశాలు కనిపించడం లేదు. పదిహేనేళ్లన నుంచి అంటే 2014 రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కోలుకునే పరిస్థితి లేదు. ఇక కోలుకోనే అవకాశాలు కూడా లేవు. టీడీపీ, వైసీపీ వంటి బలమైన పార్టీలు కూడా కాంగ్రెస్ ను కలుపుకుని పోయేందుకు ప్రయత్నించవు. అందుకే తమకు దగ్గరగా ఉన్న ఏమీ ఓటు బ్యాంకులేని కాలం చెల్లిన సిద్ధాంతాలతో పయనిస్తున్న కమ్యునిస్టులతోనే ప్రయాణం సాగించాల్సి ఉంటుంది. అందుకే వైఎస్ షర్మిలకు రాజకీయ భవిష్యత్ కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఆమె మరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి.

# ఏబీవీ లెక్కేంటో...

**కాకినాడ, ఏప్రిల్ 17, పెన్ పవర్:** 2019 ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై జరిగిన కోడికత్తి దాడి కేసుపై కొత్త రాజకీయం ప్రారంభమయింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అమలాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కోడికత్తి శీను కుటుంబాన్ని పరామర్శించారు. శీను తప్పు చేసి ఉండవచ్చు కానీ.. జగన్ మోహన్ రెడ్డి వైఖరి వల్ల ఆ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ అంశంపై వైఎస్ఆర్‌సీపీకి చెందిన పత్రికలో ఓ కథనం వచ్చింది. జగన్ కోడికత్తి శీను దాడి చేసినప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా ఏబీవీనే ఉన్నారు. జగన్ పై కోడికత్తి దాడి వెనుక ఆయన ఉన్నారని ఇదే సాక్ష్యమని.. ఆరోపించింది. వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా అదే ప్రకటన చేశారు. వెంటనే ఏబీ వెంకటేశ్వరరావు సోషల్ మీడియాలో స్పందించారు. జగన్ పై జరిగిన కోడికత్తి దాడి కేసు గురించి, శీనుకు జరిగిన అన్యాయం గురించి, విచారణ గురించి మొత్తం చర్చించడానికి తాను రెడీ అయినా.. అది సాక్షి టీవీలో అయినా సరే సిద్ధమని ప్రకటించారు. జగన్ పై కోడికత్తితో జనపల్లి శ్రీనివాసరావు దాడి చేసినప్పుడు కేసును రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే అప్పట్లో పోలీసులపై నమ్మకం లేదని కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని జగన్ , వైసీపీ తరపున హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ విచారణ జరుగుతున్న సమయంలోనే కేంద్రం తాము నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తో దర్యాప్తు చేయిస్తామని తెలిపింది. దాంతో కేసు ఏపీ పోలీసుల నుంచి ఎన్ఐఏకు బదిలీ అయింది. ఎన్ఐఏ సహజంగా.. జాతీయ భద్రతతో సంబంధం ఉన్న కీలక కేసుల్నే చూస్తుంది. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి తీసుకు వచ్చేలా ఏళ్ల తరబడి ప్రయత్నించి సక్సెస్ అయిన ఇప్పుడు ప్రశ్నిస్తోంది. అలాంటి ఎన్ఐఏ.. జగన్ పై దాడి కేసును సమగ్రంగా పరిశోధించింది. కోడికత్తి శీను దాడి చేయడానికి ఎవరూ పురికొల్పలేదని తేల్చారు. అయితే ఎనఐఏ లాంటి దిగ్గజ సంస్థ దర్యాప్తులో నిజాలు తేలలేదని వైఎస్ఆర్‌సీపీఆరోపిస్తోంది. జగన్ బాధితుడిగా సాక్ష్యం చెప్పడానికి కూడా కోర్టుకు హాజరు కావడం లేదు. దీనిపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆరేళ్లకుపైగా జనపల్లి శ్రీనివాసరావు జైలుకే పరిమితమయ్యారు. జగన్ వీరాభిమాని అయిన జనపల్లి శీను జగన్ కు భారీ మెజార్టీ రావడానికి.. సానుభూతి వచ్చేలా దాడి చేశానని చెబుతూ వస్తున్నారు. కానీ ఆయనపై వైసీపీ నేతలకు మాత్రం అభిమానం లేదు. ఆయన టీడీపీ కుట్ర కారణంగా దాడి చేశారని నమ్ముతున్నారు.

# విజయసాయిరెడ్డికి... వయా బీజేపీనా...

**నెల్లూరు, ఏప్రిల్ 17, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో రాజ్యసభ ఎన్నికకు సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. వైసీపీ ఎంపీ గా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీగా ఉన్న స్థానాన్ని ఎన్నికల కమిషన్ భర్తీ చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 29వ తేదీ వరకూ ఈ ఎన్నిక కోసం నామినేషన్లను స్వీకరించనున్నారు. 30వ తేదీన నామినేషన్లను పరిశీలించనున్నారు. మే 2వ తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహారణకు గడువుగా నిర్ణయించారు. మే 9వ తేదీన ఎన్నికను నిర్వహించనున్నారు. అదే రోజు ఐదు గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. దీంతో ఈ స్థానానికి ఎవరు ఎంపిక అవుతారన్న దానిపై పెద్దయెత్తున చర్చ మొదలయింది. ఇప్పటికే అనేక మంది ఆశావహులు మూడు పార్టీల్లోనూ ఉన్నారు. ఇప్పటి వరకూ రాజ్యసభలో జనసేనకు ప్రాధాన్యత లేదు. అయితే ఈసారి జనసేనకు అవకాశమిస్తారా? లేదా టీడీపీ ఈ స్థానం తీసుకుంటుందా? అన్నది చూడాలి. మరోవైపు రాజ్యసభలో తాను సొంతంగా బలం పెంచుకోవడానికి బీజేపీ ఈ రాజ్యసభ స్థానాన్ని కోరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే విజయసాయిరెడ్డిని ఒప్పించి రాజీనామా చేయించింది బీజేపీ కావడంతో ఆ స్థానాన్ని తమకే ఇవ్వాలని బీజేపీ కోరనుంది. అయితే ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు అవకాశం కల్పించాము కాబట్టి ఈ స్థానాన్ని తమకు ఇవ్వాలని టీడీపీ కోరనున్నట్లు తెలిసింది. మరొకవైపు జనసేనకు రాజ్యసభలో అభ్యర్థులు ఎవరూ లేకపోవడంతో ఆ పార్టీ కూడా ఈ స్థానాన్ని కోరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే చివరకు బీజేపీదే పై చేయి అవుతుందన్నది రాజకీయ విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు త్వరిత గతిన పూర్తి కావాలంటే కొన్ని పదవులు త్యాగం చేయాల్సి వస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే బీజేపీకే విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానాన్ని ఇచ్చే అవకాశముందన్న అంచనాలు కూడా ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈరోజు ఢిల్లీకి వెళుతున్న చంద్రబాబు నాయుడు కేంద్ర పెద్దలతో మాట్లాడే అవకాశముందని కూడా చెబుతున్నారు. సాయిరెడ్డి ఒకే అంటే... మరొక వైపు ఈ స్థానంలో తిరిగి విజయసాయిరెడ్డి పోటీ చేసే విషయాన్ని కూడా కొట్టిపారేయాలేమంటున్నారు. గతంలో వైసీపీ రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆర్. కృష్ణయ్య తరహాలోనే విజయసాయిరెడ్డి కూడా తిరిగి బీజేపీలో చేరి రాజ్యసభకు పోటీ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. అదే జరిగితే విజయసాయిరెడ్డికే తిరిగి బీజేపీ టిక్కెట్ ఇచ్చే అవకాశాలున్నాయి. విజయసాయిరెడ్డికి బీజేపీ ఢిల్లీ పెద్దలతో ఉన్న సంబంధాలతో ఈ ప్రచారం నిజమయ్యే అవకాశాలు లేకపోలేదు. విజయసాయిరెడ్డి కాకుంటే మాత్రం ఆంధ్రప్రదేశ్ నుంచి మరో కీలక నేతను ఈ పదవికి ఎంపిక చేసే అవకాశాలున్నాయన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# గంటాకు వార్నింగ్...

**విశాఖపట్టణం, ఏప్రిల్ 17, పెన్ పవర్:** మ్మెల్యే గంటా శ్రీనివాసరావుపై టీడీపీ అధినాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ ఆంధ్రప్రదేశ్ పరువు తీసేలా ఉందని టీడీపీ అధినాయకత్వం అభిప్రాయపడింది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. “ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం.ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు వచ్చిన నేను విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడినుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరారు. విశాఖ – విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇది విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి” అంటూ ట్వీట్ చేశారు.అయితే ఈ ట్వీట్ పై టీడీపీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న సొంత పార్టీపై ఇలాంటి ట్వీట్లు చేయడం ఏంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది. ఇలా చేయడం పార్టీతో పాటు ప్రభుత్వం పరువు కూడా తీసినట్లవుతుందని అభిప్రాయపడింది. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. అలాగే పౌర విమానయానశాఖ మంత్రి కూడా కింజారపు రామ్మోహన్ నాయుడు ఉన్నారు. పార్టీ అంతర్గత సమావేశాల్లోనైనా ఈ విషయాలు మాట్లాడాలి. లేకుంటే నేరుగా తెలుగుదేశం పార్టీకి చెందిన రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లాలి. అంతే తప్పించి ఇలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి పరువును బజారు కీడ్చటమేంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ పై టీడీపీ నాయకత్వం వివరణ ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది.కావాలనే గంటా శ్రీనివాసరావు ఈ ట్వీట్ చేసినట్లు అర్థ మవుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలంటూ టీడీపీ అధినాయకత్వం గంటా శ్రీనివాసరావుకు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ట్వీట్ ను చూస్తుంటే కావాలని, ప్రభుత్వాన్ని, పార్టీని ఇరుకున పెట్టాన్న ప్రయత్నమే ఆయనలో కనపడుతుందని చంద్రబాబు నాయుడు కూడా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మొత్తం మీద టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేసిన ఈ ట్వీట్ మాత్రం పార్టీలో పెద్దయెత్తున చర్చకు దారితీసింది.

# దుబాయి హతుల వారసులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

## జపాన్ పర్యటన నుంచి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించాలని అధికారులను ఆదేశించిన సీఎం

ఇటీవల దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ యువకుల కుటుంబ సభ్యులకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగాలు ఇవ్వాలని జపాన్ పర్యటన నుంచి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్ తో పాటు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట కు చెందిన స్వర్గం శ్రీనివాస్ లు దుబాయి లో హత్యకు గురైన విషయం తెలిసిందే. దుబాయి నుంచి మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దుబాయి లోని భారత రాయబార కార్యాలయానికి, ఢిల్లీ లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖలు రాశారు. ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ బృందం, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి లు మృతుల కుటుంబాలను పరామర్శించారు.

# స్టెయిన్ చెప్పిన రోజు వచ్చేసింది.. వాంఖడేలో 300 పరుగులు ఖాయమా..



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా దిగ్గజ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ ఐపీఎల్ 2025 ప్రారంభమైన రెండు రోజులకే ఏ మ్యాచ్ లో 300 పరుగులు వస్తాయో జోస్యం తెలిపాడు. 2025 మార్చి 24 న "చిన్న జోస్యాన్ని చెబుతున్నాను. ఏప్రిల్ 17 న ఐపీఎల్ లో మనం తొలిసారి 300 పరుగుల స్కోర్ ను చూస్తాము". అని స్టెయిన్ తన ఎక్స్ లో రాసుకొచ్చాడు. స్టెయిన్ చెప్పిన రోజు రానే వచ్చింది. ఐపీఎల్ 2025 లో భాగంగా గురువారం (ఏప్రిల్ 17) ముంబై ఇండియన్స్ తో, సన్ రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. ముంబై వాంఖడే వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ లో పరుగుల వరద ఖాయంగా కనిపిస్తుంది. ఇరు జట్లలో పవర్ ఫుల్ హిట్టర్లు ఉండడంతో స్టెయిన్ ఈ మ్యాచ్ లో 300 పరుగులు వస్తాయని అంచనా వేశాడు. హెడ్, అభిషేక్ శర్మ, క్లాసన్, ఇషాన్ కిషాన్, నితీష్ రెడ్డిలతో సన్ రైజర్స్ దుర్భేధ్యంగా ఉంది. మరోవైపు ముంబై జట్టులో రోహిత్ శర్మ, విల్ జాక్స్, సూర్య కుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య వంటి అంతర్జాతీయ స్టార్లు ఉన్నారు. ఆదివారం (మార్చి 23) సన్ రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఏకంగా 528 పరుగులు నమోదయ్యాయి. ఆ తర్వాత పంజాబ్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో 492 పరుగులు వచ్చాయి. నేడు జరగనున్న మ్యాచ్ లో 300 పరుగులు రాకపోయినా ఈ రెండు భారీ స్కోర్ వచ్చేలా ఉంది. ఐపీఎల్ ఇప్పటివరకు 300 పరుగులు నమోదు కాలేదు. చాలా జట్లు 250 కి పైగా పరుగులు సాధించినా 300 పరుగుల స్పెషల్ మ్యాజిక్ ఫిగర్ ను ఇప్పటివరకు ఏ జట్టు టచ్ చేయలేదు. బ్యాటింగ్ పిచ్ లు, బ్యాటర్ల హవాతో

ఐపీఎల్ లో బౌలర్ల కష్టాలు కొనసాగుతున్నాయి. భారీ హిట్టింగ్ తో బౌలర్లను బ్యాటర్లు దడిపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లో 300 పరుగులు బాదడం ఖాయంగా కనిపిస్తుంది. అభిమానులు కూడా ఈ సారి 300 పరుగులు వస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ టోర్నీలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో పాటు ముంబై ఇండియన్స్ తడబడుతుంది. రెండు జట్లు కూడా ఆడిన 6 మ్యాచ్ ల్లో 2 విజయాలు సాధించి.. మరో నాలు మ్యాచ్ ల్లో ఓడిపోయాయి. ఈ రోజు జరగబోయే మ్యాచ్ కు ఇరు జట్లకు అత్యంత కీలకం. ఈ మ్యాచ్ లో ఓడిపోయిన జట్టు ప్లే ఆఫ్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంటుంది.

# రోహిత్‌ను చూసి చాలా నేర్చుకున్నా: ట్రావిస్ హెడ్

**ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రోహిత్‌పై హెడ్ ప్రశంసలు**

**హిట్‌మ్యాన్ ఆటను చూస్తూ ఎంజాయ్ చేస్తానన్న సన్‌రైజర్స్ ఓపెనర్**



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబయి ఇండియన్స్ (ఎంఐ) మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఓపెనర్ ట్రావిస్ హెడ్ ప్రశంసలు కురిపించాడు. ముంబయిలోని వాంఖడేలో ఈరోజు ఇరుజట్లు తలపడనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ విధ్వంసకర ఓపెనర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... "హిట్‌మ్యాన్‌తో ఎప్పుడూ సమయం స్పెండ్ చేయలేకపోయినా అతడిని చూసి చాలా నేర్చుకున్నా. రోహిత్ క్రికెట్ ఆడే విధానం చాలా ప్రత్యేకం. అతడి ఆటను చూస్తూ ఎంజాయ్ చేస్తా. రెండేళ్లుగా కెప్టెన్‌గా, ఓపెనర్‌గా టీమిండియాను నడిపిస్తున్న విధానం స్ఫూర్తిదాయకం" అని హెడ్ చెప్పుకొచ్చాడు. ఇక ఈ సీజన్‌లో ఎంఐ, ఎస్ఆర్‌హెచ్ రెండు జట్లు కూడా ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో రాణించలేదనే చెప్పాలి. ముంబయి ఆడిన 6 మ్యాచ్‌లలో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతుంటే... హైదరాబాద్ తొమ్మిదో స్థానంలో ఉంది. అయితే, ఈ రెండు టీమ్స్ తాము ఆడిన తమ ఆఖరి మ్యాచ్‌లను విజయాలతో ముగించాయి. అంతకుముందు వరుస పరాజయాలతో సతమతమైన ఇరు జట్లు ఎట్టకేలకు గెలుపు బాటపట్టాయి. దీంతో ఇవాళ్టి మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఢిల్లీ బౌలింగ్ కోచ్‌కు బీసీసీఐ భారీ జరిమానా.. ఎందుకంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో బుధవారం (ఏప్రిల్ 16) రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్ క్రికెట్ ఫ్యాన్స్ ను థ్రిల్ కు గురి చేసింది. అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్ మొదట టై అయింది. సూపర్ ఓవర్ థ్రిల్లర్ లో రాజస్థాన్ రాయల్స్ పై ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. 12 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ ఒక రెండు బంతులు మిగిలి ఉండగానే థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. సూపర్ ఓవర్ జరుగుతున్న సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్ ఐపీఎల్ రూల్ కోడ్ ఉల్లంఘించినట్టు తేలింది.

డగౌట్ లో నాలుగో అంపైర్ తో గొడవ పడ్డాడు. బౌండరీ బయట ఉన్న మునాఫ్ పటేల్.. తన జట్టులో ఒక ప్లేయర్ కు ఏదో మెసేజ్ చెప్పి అతడిని గ్రౌండ్ లోకి పంపేందుకు ప్రయత్నించాడు. అయితే అక్కడే ఉన్న నాలుగో అంపైర్ పర్మిషన్ ఇవ్వలేదు. దీంతో ఢిల్లీ బౌలింగ్ కోచ్ అంపైర్ తో వాగ్వాదానికి దిగాడు. ఆర్టికల్ 2.20 ప్రకారం మునాఫ్ పటేల్ ఆట రూల్స్ కు విరుద్ధంగా ప్రవర్తించినట్టు తేలింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్ కు బీసీసీఐ భారీ జరిమానా విధించింది. ఐపీఎల్ రూల్స్ బ్రేక్ చేసినందుకు మునాఫ్ కు మ్యాచ్ ఫీజులో 25% ఫైన్ వేశారు. దీంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ విధించబడింది. జేమ్స్ హోప్స్ స్థానంలో 2025 సీజన్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ గా మునాఫ్ పటేల్ ను నియమించారు. 2018లో ప్రొఫెషనల్ క్రికెట్ నుంచి రిటైరైన మునాఫ్ తన కెరీర్‌లో తొలిసారి హై ప్రొఫైల్ కోచింగ్ బాధ్యతలు చేపడుతున్నాడు. మునాఫ్ ఇండియా తరపున అన్ని ఫార్మాట్లలో 86 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడి 125 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ (2008), ముంబై ఇండియన్స్ (2013)కు ప్రాతినిధ్యం వహించాడు.

# ట్రెడిషనల్ టచ్ లో దిశా పటాని హై గ్లామర్ ట్రీట్



కృతి శెట్టి తన సమ్మర్ చిక్ లుక్‌లో మెరుస్తోంది

బాలీవుడ్ గ్లామర్ డాల్ దిశా పటానీ ఎంత స్టైలిష్‌గా ఉండాలో మరోసారి నిరూపించింది. తాజాగా ఆమె ఓ ఈవెంట్‌కు హాజరైన సమయంలో ధరించిన ఆరెంజ్ కలర్ ఔట్‌ఫిట్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అందమైన చీరకు మ్యాచింగ్ బ్లౌజ్, డీప్ నెక్ డిజైన్‌తో క్లాసీగా, మోడరన్‌గా కనిపించిన దిశా పటానీ లుక్కు నెటిజన్లను ముగ్ధులను చేస్తోంది. ఈ ఫొటోల్లో దిశా కవర్ చేసిన ఎక్స్‌ప్రెషన్స్, ఆమె హుందా చిరునవ్వు చూసిన వారెవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందంతో పాటు స్టైల్‌కు ప్రాధాన్యత ఇచ్చే దిశా.. ఈసారి తన గ్లామర్ టచ్తో ఆకట్టుకుంది. కేప్ పైను వర్క్ ఉన్న ఈ దుస్తులు ఆమెపై ఎంతో గ్రేస్‌ని చూపించాయి. జ్యూవెలరీ, వేవీ హేర్ స్టైల్‌తో ఆమె లుక్ మరింత మెరిసిపోయింది. దిశా పటానీ కెరీర్ విషయానికొస్తే.. మోడలింగ్‌తో తన ప్రయాణం మొదలుపెట్టి, 'లోఫర్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత బాలీవుడ్‌కు వెళ్లిన దిశా, 'ఎమ్.ఎస్.ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరి', 'బాఘీ 2', 'మలంగ్', 'ఏక్ విలన్ రిటర్న్స్' వంటి సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె స్టంట్స్, డ్యాన్స్‌లు కూడా యువతలో మంచి ఫాలోయింగ్ తెచ్చాయి. ప్రస్తుతం దిశా పటానీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ మీద దృష్టి పెట్టింది. ప్రభాస్‌తో 'కల్కి 2898 ఏ.డి.'లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఆమె నటనతో పాటు గ్లామర్ అందాల గురించి కూడా సోషల్ మీడియాలో నిత్యం చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు వచ్చిన ఈ ఫొటో షూట్ కూడా దిశా హాట్ ఇమేజ్‌ను మరింత పెంచేసింది. ఇక ఈ లుక్స్ చూసిన నెటిజన్లు "ఫైర్!", "అందానికి నిర్వచనం ఈమె", "ఎక్స్‌ప్రెషన్‌లో క్లాస్", అంటూ కామెంట్స్ పెట్టుతు న్నారు. నిజంగానే దిశా ఈ ఫొటో లుక్‌తో మరోసారి హాట్ టాపిక్ అయ్యింది. తెరపైనే కాకుండా సోషల్ మీడియా లెవెల్లోనూ ఆమె జోరు అదే స్థాయిలో నడుస్తోంది.





బ్లూ లెహంగాలో దివి యొక్క క్లాసీ లుక్ హృదయాలను గెలుచుకుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com